# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 36 పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 01 - ఫిబ్రవరి- 2025


## సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు చుక్కెదురు..




అమరావతి, జనవరి 31: గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ నేతలకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి జస్టిస్ విక్రంనాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం నిరాకరించింది. అయితే గతంలో ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం నిందితులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో తమ వద్దకు రావాల్సిన అవసరం లేదని.. కింద కోర్టుకు వెళ్లాలంటూ వారికి ఏపీ హైకోర్టు సూచించింది. దాంతో ఈ హైకోర్టు ఉత్తర్వులపై ఈ దాడితో ప్రమేయం ఉందని భావిస్తున్న 33 మంది నిందితులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో తాము సైతం జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారం స్పష్టం చేసింది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు.. ముందస్తు బెయిల్ కోసం ట్రయిల్ కోర్టునే ఆశ్రయించాలని వారికి జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది. అంతేకాదు..

## కాంగ్రెస్ ఆరోపణల్లో నిజం లేదు..
# కేసీఆర్ ఎంతో కష్టపడ్డారు

- తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం
- నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్
- "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని..
- తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు.




హైదరాబాద్, జనవరి 31: నీళ్ళ మీద రేవంత్ రెడ్డి ప్రభుత్వం నీచ రాజకీయం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో "నీళ్లు - నిజాలు"పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. నీటి విషయాల్లో రాజకీయం చేయడం మానేసి నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయానికి గోదావరి వరదను కూడా తట్టుకొని మేడిగడ్డ బ్యారేజీ మేరునగధీరుడిలా నిలబడిందన్నారు. కేసీఆర్ పూర్తి చేసిన ప్రధాన ప్రాజెక్టుల్లో మిగిలి ఉన్న చిన్న చిన్న పనులను ప్రభుత్వం పూర్తి చేయాలన్నారు. రాజకీయాలకు అతీయంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజనీతజ్ఞతను ప్రదర్శించాలన్నారు. వైఎస్ఆర్ ప్రారంభించిన ఆరోగ్య శ్రీని కేసీఆర్ కొనసాగించారని..

## మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల
# వార్షికోత్సవంలో పాల్గొన్న సీఎం

బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించామని వెల్లడి

అధికారంలోకి వచ్చిన 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేశామన్న సీఎం

మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి దాదాపు రూ. 16 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.




తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశ్వవిద్యాలయాల అధ్యాపకుల పదవీ విరమణ వయస్సును పెంచామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, బడ్జెట్‌లో విద్యాశాఖకు రూ.21 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అంతేకాకుండా, మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధికి దాదాపు రూ. 16 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. గతంలో నోటిఫికేషన్లు జారీ చేసినప్పటికీ, నియామక ప్రక్రియ సంవత్సరాల తరబడి కొనసాగేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత,

## దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది : ప్రధాని మోదీ




- మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని..
- ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం
- కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ

ఢిల్లీ: పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 11 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఎంపీలంతా పార్లమెంట్‌కు చేరుకున్నారు.

## నేను కొడితే మామూలుగా ఉండదు
# : రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ వార్నింగ్




- మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానన్న కేసీఆర్
- రాష్ట్రంలో ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయని విమర్శ
- ఎవడో చెప్పిన మాటలు విని ప్రజలు ఓటేశారని వ్యాఖ్య
- రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే నిలిచిపోయాయని కేసీఆర్ విమర్శించారు.
- రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీరియస్ వార్నింగ్


హైదరాబాద్ : రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. తాను మౌనంగా, గంభీరంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకు ఉన్న అలవాటు అని చెప్పారు. ఫిబ్రవరి నెల చివర్లో భారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## కేసీఆర్‌ను రాఖీ సావంత్‌తో
# పోల్చిన రేవంత్ రెడ్డి!

కేసీఆర్ బలంగా కొట్టడం కాదు, ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలన్న రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆగ్రహం

ప్రజలు తిరస్కరించినా బుద్ధి రాలేదని విమర్శ




మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొడితే బలంగా కొడతానని కేసీఆర్ అంటున్నారని, కానీ ఆయన ముందు సరిగ్గా నిలబడటం నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. "అసలు నువ్వు ఊగుతున్నావా? తూలుతున్నావా?" అని వ్యంగ్యంగా అన్నారు. "నాకు, కేసీఆర్‌కు పోల్ పెడితే (సోషల్ మీడియాలో) ఆయనకే ఎక్కువ ఓట్లు వచ్చాయట. సల్మాన్ ఖాన్, రాఖీ సావంత్‌కు పోల్ పెడితే రాఖీకే ఎక్కువ ఓట్లు వస్తాయి. అంత మాత్రాన సల్మాన్ ఖాన్ స్టార్ కాకుండా పోతాడా?" అని వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆరోపించారు. రైతుబంధు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారన్నారు. ధనిక రాష్ట్రమంటూ అబద్ధాలు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. కేసీఆర్‌లా మాట ఇచ్చి ఎగ్గొట్టేవాడిని కాదని, ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు.

## టీటీడీ పాలకమండలి అత్యవసర సమావేశం..




తిరుమల, జనవరి 31: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించుకుని ఏర్పట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ చైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ..

## డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం





మార్చిలో డీఎస్సీ నోటిఫికేషన్

విద్యా సంవత్సరం ప్రారంభంలోపే నియామకాలు పూర్తి

అమరావతి : ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని కబురు చెప్పారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ

## విద్యా ఉపాధి రంగానికి కేటాయింపులు పెంచుతారా..?




2025 కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటిన పార్లమెంట్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మోదీ ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి 11వ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. కేంద్ర రాబోయే బడ్జెట్‌లో విద్య, ఉపాధి రంగానికి భారీగా కేటాయింపులు చేస్తారని ఆశిస్తున్నారు. ఈ రెండు రంగాలు దేశ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాకుండా సాధారణ పౌరుడి జీవనశైలిని సైతం ప్రభావితం చేస్తాయి. విద్య, ఉపాధి రంగాలకు సంబంధించి బడ్జెట్ నుంచి ఏం ఆశిస్తున్నారో ఓసారి తెలుసుకుందాం..!

## భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలుపుతాం.. రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు




ఢిల్లీ: ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం.

## రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని
# చెప్పడంలేదు: సీఎం చంద్రబాబు

కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్

త్వరలో ఎమ్మెల్సీ ఎన్నికలు...

నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం

రాజేంద్రప్రసాద్, రాజశేఖర్ లను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచన



అమరావతి : సీఎం చంద్రబాబు కూటమి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. త్వరలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండడంతో, ఈ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి బలపరుస్తున్న అభ్యర్థులు రాజశేఖర్, రాజేంద్రప్రసాద్ లను భారీ మెజారిటీ గెలిపించాలని తెలిపారు. ఏ ఎన్నిక వచ్చినా అధికార పక్షం గెలిచినప్పుడే రాష్ట్రంలో సుస్థిరపాలన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు. కొత్తగా వచ్చిన నేతలు మరింత చిత్తశుద్ధితో పనిచేయాలని ఉద్బోధించారు. ఇచ్చిన హామీలపై కృషి చేయాల్సిన అవసరం ఉందని, అయితే రాత్రికి రాత్రే అన్నీ జరిగిపోతాయని మనం చెప్పడంలేదని నేతలతో అన్నారు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకుంటూనే హామీలు అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసని, గాడి తప్పిన వ్యవస్థలను ఇప్పుడు చక్కదిద్దుతున్నామని చెప్పారు. త్వరలోనే 16,347 టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

## ఉద్యోగాలే ఉద్యోగాలు..
## యువతకు ఏపీ ప్రభుత్వం బంపర్




- ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే
- విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.

అమరావతి, జనవరి 31: డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. మార్చిలో ప్రక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు.

## మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల
# వార్షికోత్సవంలో పాల్గొన్న సీఎం

మొదటి పేజి తరువాయి

కేవలం 55 రోజుల్లోనే డీఎస్సీ నియామక ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. విశ్వవిద్యాలయాలను పునరావాస కేంద్రాలుగా మార్చారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపకులపతులను నియమించి, ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సును పెంచామని పేర్కొన్నారు. 21 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విద్యపై చేసే ఖర్చు, భవిష్యత్తుకు పెట్టుబడి అని ఆయన అన్నారు. విద్యాశాఖను తన ఆధీనంలోనే ఉంచుకొని నిత్యం సమీక్షిస్తున్నానని చెప్పారు. మొగిలిగిద్ద పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన అన్నారు.

## డీఎస్సీ అభ్యర్థులకు తియ్యని
# కబురు చెప్పిన కూటమి ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. డీఎస్సీ ప్రక్రియ మార్చిలో ప్రారంభించి విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే లోపే పూర్తి చేస్తామని తెలిపారు. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండడం తెలిసిందే. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలో 80 శాతం టీచర్ నియామకాలు చేపట్టింది తామేనని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతోందని, విద్యా రంగానికి సంబంధించి ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో టీచర్ల అభిప్రాయాలు ఉంటాయని వివరించారు. విద్యాశాఖ కమిషనర్ ప్రతి శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలు వింటున్నారని, ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత కోసం ట్రాన్స్ ఫర్ యాక్ట్ తీసుకువస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు. విద్యా వ్యవస్థలో అనాలోచిత నిర్ణయాలు తీసుకోకూడదని, అందుకే తమ ప్రభుత్వం విద్యా వ్యవస్థలో భాగస్వాములతో చర్చించాకే నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు.

## నేను కొడితే మామూలుగా ఉండదు:
# రేవంత్ ప్రభుత్వానికి కేసీఆర్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో జహీరాబాద్ నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో కేసీఆర్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో హరీశ్ రావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే నిలిచిపోయాయని కేసీఆర్ విమర్శించారు. కాళేశ్వరం, బసవేశ్వరం, సంగమేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రభుత్వం ఎందుకు ఆపిందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టుపై దండయాత్ర చేయాలని హరీశ్ రావుకు చెపుతున్నానని అన్నారు. ఎవడో చెప్పిన మాటలు నమ్మి ప్రజలు ఓటు వేశారని... తెలంగాణకు మంచి గుణపాఠం జరిగిందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. కైలాస ఆటలో పైకి పోయిన తర్వాత పెద్ద పాము మింగినట్టు రాష్ట్ర పరిస్థితి తయారయిందని అన్నారు. కరోనా సమయంలో కూడా తాను రైతు బంధు ఇచ్చాని, రైతుల కోసం ఎన్నో మంచి పథకాలు తీసుకొచ్చానని... ఇప్పుడు అంతా గంగలో కలిసిపోయిందని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టిందని... రాజకీయాల కోసం పుట్టింది కాదని అన్నారు.

## దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు
# నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుంది : ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

సమావేశాలు ప్రారంభానికి ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నట్లు చెప్పారు. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారని.. పార్లమెంట్‌లో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలని ఆకాంక్షించారు. భారత శక్తి సామర్థ్యాలు మనకు విశేష గుర్తింపునిస్తాయన్నారు. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ ఉంటుందన్నారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో పనిచేయాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు చెప్పారు. కొత్త విధానాలపైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుందని మోదీ వివరించారు. ఈ సమావేశాల్లో కీలక బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు. అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిగేలా సభ్యులు సహకరించాలని, బిల్లులకు విపక్షాలు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. కాగా, జనవరి 31 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో 16 బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది. వక్ఫ్(సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల(సవరణ) బిల్లు, రైల్వే(సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ(సవరణ) బిల్లుతో పాటు వలస, విదేశీయుల బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నది. ఈ నేపథ్యంలో గురువారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. పార్లమెంటరీ కమిటీల్లో మెజార్టీని ఉపయోగించి అజెండాను కేంద్రం బలవంతంగా రుద్దుతున్నదని విపక్షాలు ఆరోపించాయి.

## విద్యా ఉపాధి రంగానికి
# కేటాయింపులు పెంచుతారా..?

మొదటి పేజి తరువాయి


పీఎం విద్యాలక్ష్మి యోజనతో విద్యార్థులకు ఆర్థిక సాయం

దేశవ్యాప్తంగా విద్యార్థులు, పరిశోధకులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది సైతం సాధారణ బడ్జెట్‌పై భారీగానే ఆశలు పెట్టుకున్నారు. మోదీ సర్కారు గత కొద్ది సంవత్సరాలుగా విద్య, ఉపాధి, నైపుణాభివృద్ధికి బడ్జెట్‌ను పెంచుతూ వచ్చింది. 2024లో ఈ రంగానికి రూ.1.48లక్షల కోట్లు కేటాయించింది. అందులో అత్యధికంగా రూ.73,498 కోట్లు పాఠశాల విద్య, అక్షరాస్యత కోసం కేటాయించింది. గత బడ్జెట్‌లో ఉన్నత విద్య కోసం రూ.10లక్షల వరకు రుణాలకు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ పథకాన్ని 2024 నవంబర్ 6న మంత్రివర్గం ఆమోదించింది. ఇందు కోసం కొత్తగా పోర్టల్‌ను సైతం సిద్ధం చేసింది. స్కీమ్‌లో విద్యార్థులకు ఎలాంటి ష్యూరిటీ లేకుండా రూ.లక్ష నుంచి రూ.10లక్షల వరకు రుణం తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రతి సంవత్సరం దాదాపు 22లక్షల మంది విద్యార్థులు రుణం ఇవ్వనున్నది.

ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు..

పరిశోధనలతో పాటు ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నది. నవంబర్ 2024లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పరిశోధకుల కోసం 'వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్' పేరు కొత్త పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకంలో దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 6300 ప్రభుత్వ ఉన్నత విద్యా సంస్థలలోని 1.8 కోట్ల మంది విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు మరియు శాస్త్రవేత్తలకు ప్రయోజనం చేకూరనున్నది. రూ.6వేలకోట్ల భారీ బడ్జెట్‌ను స్కీమ్‌కు కేటాయించింది. ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్‌తో పాటు స్వయంప్రతిపత్తి కలిగిన యూజీసీ ఇంటర్-యూనివర్సిటీ సెంటర్లతో సమన్వయం చేస్తారు. వికసిత్ భారత్, జాతీయ విద్యా విధానం -2020, అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ లక్ష్యాల సాధనలో ఉపయోగపడనున్నది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోని విద్యార్థులు.. అన్ని విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఈ స్కీమ్ ద్వారా స్కాలర్ ప్రచురణలకు యాక్సెస్ లభిస్తుంది. ఈ పథకం మొత్తం డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంటుంది. ఉన్నత విద్యా సంస్థలు, కేంద్ర ప్రభుత్వ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ లేబొరేటరీలు సులువుగా ఈ పథకం లబ్ధిని పొందేలా చూడడంతో పాటు ఈ పథకంతో దేశవ్యాప్తంగా విద్యారంగంలో రీసెర్చ్, ఆవిష్కరణలు మెరుగవుతాయని కేంద్రం ఆశిస్తున్నది.

సోషల్ మీడియా వేదికగా విజ్ఞప్తులు




ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా విద్యార్థులు బడ్జెట్ గురించి తమ విజ్ఞప్తులు కేంద్రమంత్రి ముందుంచారు. ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రత్యేక కానుకలు ఆశిస్తున్నట్లుగా తెలిపారు. దాంతోనే తాము చదువు'కొనే' పరిస్థితి తప్పుతుందని.. ఎలాంటి ఆటంకాలు లేకుండా చదువులను పూర్తి చేసుకోగలుగుతామని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. గత కొద్ది సంవత్సరాలుగా బడ్జెట్‌లో విద్య, ఉన్నత విద్యకు కేటాయింపులు పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న ఉపాధిరంగం, డిజిటిల్ యుగం డిమాండ్లను తీర్చేందుకు మరింత కేటాయింపులు పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. నాణ్యమైన విద్యను అందించడం వ్యక్తిగత స్థాయిలోనే కాకుండా దేశ స్థూల దేశీయోత్పత్తి ని పెంచవడం అవసరమని చెబుతున్నారు.

విద్య డిజిటలైజేషన్

ఈ సారి కేంద్రం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో కేంద్రం ఎడ్యుకేషన్ డిజిటలైజేషన్‌కు ఎక్కువగా ప్రాధాన్యం ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మహమ్మారి తర్వాత ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విధానం పెరిగింది. ఈ క్రమంలో డిజిటల్ విద్యకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచుతుందని భావిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విద్యారంగం మెరుగునకు ప్రయత్నాలు జరిగాయి. ఈసారి కేంద్ర బడ్జెట్‌లో కొత్త జాతీయ విద్యా విధానం ను మరింత ప్రభావవంతంగా చేసేందుకు చర్యలు తీసుకునే అవకాశాలు లేకపోలేదు.

# ఉద్యోగాలే ఉద్యోగాలు.. యువతకు ఏపీ ప్రభుత్వం బంపర్

మొదటి పేజి తరువాయి



ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు.

### నామినేటెడ్ పోస్టుల జాతర ఎప్పుడంటే..

### వైసీపీ ఆందోళనలు విడ్డూరం

జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేలు కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. "మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది" అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

### నాయకల ఎదుగుదలకు కొత్త ప్రతిపాదన

నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు.

### లోకేష్ సీరియస్...

పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు. పార్టీ కార్యాలయంలో పోలీసులు ఎందుకు ఎక్కువ ఉన్నారంటూ మంత్రి సీరియస్ అయ్యారు. ఇంతమంది పోలీసులు ఎందుకు వచ్చారనే దానిపై అధికారులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలో జరిగే పోలిట్ బ్యూరో సమావేశానికి ఇంతమంది పోలీసులు అవసరమా అని అధికారులను అడిగారు. బందోబస్తు పేరుతో పార్టీ కార్యాలయానికి వచ్చే కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయొద్దని స్పష్టం చేశారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి ప్రతిరోజు కార్యకర్తలు వస్తారు కాబట్టి, వారి వారి సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే కార్యకర్తలను పోలీసులు ఇబ్బంది పెట్ట వద్దంటూ హితువు పలికారు. "మా పార్టీకి కార్యకర్తలే బలం... కార్యకర్తలు సమస్యలపై వచ్చినప్పుడు పోలీసులు హడావుడితో వారిని ఇబ్బంది పెట్టొద్దు" అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ఆరోపణల్లో నిజం లేదు.. కేసీఆర్ ఎంతో కష్టపడ్డారు

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తుచేశారు. అదే తరహాలో కేసీఆర్ ప్రారంభించిన పనులను సీఎం రేవంత్ రెడ్డి కొనసాగించాలని డిమాండ్ చేశారు.

### వారి ఫలితమే ప్రాజెక్టు నిర్మాణం..

సీఎం రేవంత్ రెడ్డి మిస్ గైడెడ్ మిస్సైల్‌లా పనిచేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. "కేసీఆర్ శత్రువు అని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారని.. కానీ మన జలాలను తరలిస్తున్న ఆంధ్రా పాలకులు మన శత్రువులని ఆయన గమనించాలి. ఆంధ్ర కేడర్‌లో పనిచేసిన ఆదిత్యానాథ్ దాస్‌ను బాధ్యతల నుంచి తొలగించాలి. కృష్ణ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలంగా వాదనలు వినిపించాలి" అని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో అవిశ్రాంతంగా పని చేస్తేనే కోటి ఎకరాల మాగాణంగా మారిందని చెప్పుకొచ్చారు. ఎంతో మంది మేధావుల, ఇంజనీర్ల కృషి ఫలితమే అనేక ప్రాజెక్టుల నిర్మాణమన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధిలో నీటి వనరులు ఒక ప్రధాన అంశంగా పెట్టుకొని ముందుకెళ్లామని.. కానీ ఈ ప్రభుత్వం జలవనరుల రంగాన్ని విర్మిస్తోందని మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 60 ఏళ్లలో కేవలం 50 లక్షల ఎకరాలకు నీళ్లందించారని.. కానీ తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లలో కోటి ఎకరాలకుపైగా నీళ్లందించామని వెల్లడించారు. కాలంతో పోటీ పడి ప్రపంచంలోనే అత్యద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారన్నారు. కోటి 24 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రాజెక్టులను పూర్తి చేశామని ఎమ్మెల్సీ తెలిపారు.

### ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్..

### సుప్రీం కీలక వ్యాఖ్యలు

ఇన్నాళ్లు కాంగ్రెస్, టీడీపీలే అన్యాయం చేశాయనుకుంటే... ఇప్పుడు వాటికి బీజేపీ తోడయ్యిందని విరుచుకుపడ్డారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద కేంద్ర బలగాలను మోహరింపజేశారని.. కేసులు వేసి ప్రాజెక్టులను అడ్డుకున్న నీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అంటూ విమర్శించారు. జలవనరుల విషయాల్లో ఇతర రాష్ట్రాల్లో పార్టీలకు అతీతంగా ఒక్కటవుతారని.. కానీ తెలంగాణ మాత్రం కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రాజకీయం చేస్తున్నాయని ఆరోపించారు. కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు పనికిరావని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. నీళ్లు ఇవ్వక రైతుల పొట్టకొడుతున్నారని విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా, ఇరిగేషన్ శాఖ మంత్రి సొంత జిల్లాలో పంటను ఎండగొట్టారన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తి అయ్యిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఆర్భాటంగా ప్రారంభించినా ఆ ప్రాజెక్టు ద్వారా చుక్క నీరు కూడా ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు.

# కేసీఆర్‌ను రాఖీ సావంత్‌తో పోల్చిన రేవంత్ రెడ్డి!

మొదటి పేజి తరువాయి

దళితబంధు, రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. అబద్ధాలు చెప్పడం వల్లే కేసీఆర్ ఓడిపోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌కు గుండు సున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఫాంహౌస్ లో కూర్చుని సోది చెప్పడం కాదని, కేసీఆర్‌కు దమ్ముంటే అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. అసెంబ్లీకి వస్తే ఏ గ్రామంలో, ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో చెబుతామన్నారు. 14 నెలలుగా ఫాంహౌస్‌లో కూర్చొని గంభీరంగా చూస్తున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్, హరీశ్ రావులను మనపైకి వదిలాడని మండిపడ్డారు. ప్రజలు తిరస్కరించినా కేసీఆర్‌కు ఇంకా బుద్ధి రాలేదన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రావాలని, ఏబీసీడీ వర్గీకరణ చేద్దామన్నారు. కేసీఆర్ కాలం చెల్లిన వెయ్యి రూపాయల నోటు లాంటి వాడన్నారు. వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయానికి, జహంగీర్ పీర్ దర్గాకు రూ.100 కోట్ల చొప్పున ఇస్తామని చెప్పి మాట తప్పాడన్నారు. పాలమూరు ప్రాజెక్టును ఎండబెట్టాడని ఆరోపించారు.

### భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలుపుతాం..
### రాష్ట్రపతి బడ్జెట్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు

రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. 3 కోట్ల మంది పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మిస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం' అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు.



### రాష్ట్రపతి ప్రసంగంలోని ముఖ్యాంశాలు..

భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మారుస్తాం నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం మిషన్‌ను ప్రారంభించాం. ల కోసం క్రెడిట్ గ్యారంటీ స్కీమ్ తీసుకొచ్చాం -గవర్నెన్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాం ప్రపంచస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం చిన్న వ్యాపారసంస్థలు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివి ప్రపంచస్థాయి మౌలిక వసతులు కల్పిస్తున్నాం దేశీయ పౌరవిమాన రంగం అభివృద్ధి చెందుతోంది సైబర్ సెక్యూరిటీలో సమర్థతను పెంచుతున్నాం దేశ ఆర్థిక, సామాజిక, జాతీయ భద్రతకు డిజిటల్ మోసాలు, సైబర్ క్రైమ్, డీప్ ఫేక్ పెనుముప్పు పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి కృషి చేస్తున్నాం పోలవరం నిర్మాణానికి 12 వేల కోట్లు కేటాయించాం దళితులకు, వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు ఆదివాసీల ప్రాంతాల్లో 30 మెడికల్ కాలేజీలు ప్రారంభించాం ప్రజారోగ్యం కోసం 1.75 లక్షల ఆరోగ్య మందిరాలు ఏర్పాటు చేశాం పెరుగుతున్న క్యాన్సర్ కేసులను దృష్టిలో ఉంచుకొని.. పలు క్యాన్సర్ ఔషధాలపై కస్టమ్స్ సుంకాలు తొలగించాం రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం రక్షణరంగంలో ఆత్మనిర్భరతకు ప్రాధాన్యం ఇస్తున్నాం అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది భావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసం ను ప్రారంభించాం ఆర్టికల్ 370 తర్వాత జమ్ము కశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది సామాజికి, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచింది. మన ముందున్న ఏకైక లక్ష్యం.. వికసిత్ భారత్ నిర్మాణమే.

# సుప్రీంకోర్టులో వైసీపీ నేతలకు చుక్కెదురు..

మొదటి పేజి తరువాయి

ట్రయల్ కోర్టును రెండు వారాల్లో ఆశ్రయించేందుకు గడువు సైతం వారికి ధర్మాసనం కల్పించింది. ఇక ఈ వ్యవహారంలో రెండు వారాల వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దంటూ ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వాన్ని సైతం కోర్టు ఆదేశించింది. అంతేకాదు.. ఉన్నత స్థాయి కోర్టుల వ్యాఖ్యలతో సంబంధం లేకుండా నిర్ణయం తీసుకోవాలని కింది కోర్టుకు ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. తాము సైతం కేసు మెరిట్స్‌లోకి వెళ్లడం లేదని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది. 2023, ఫిబ్రవరి 19వ తేదీన గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై అప్పటి స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులు దాడికి పాల్పడ్డారు. టీడీపీ కార్యాలయ ఆవరణలో ఉన్న కారుకు నిప్పంటించి కార్యాలయంలోని సామగ్రిని ధ్వంసం చేశారు. అంతకుముందు రెండు రోజుల క్రితం టీడీపీ అధినేత చంద్రబాబు, పార్టీ జాతీయ కార్యదర్శి లోకేశ్‌పై ఎమ్మెల్యే వంశీ వ్యక్తిగత చేశారు. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు ఆగ్రహించారు. ఆ క్రమంలో వల్లభనేని వంశీపై వారు విమర్శలు గుప్పించారు.

రాష్ట్రపతి ప్రసంగంపై స్పందించిన సోనియా.. బీజేపీ మండిపాటు



దీంతో తమ నాయకుడినే విమర్శిస్తారా? అంటూ వల్లభనేని వంశీ అనుచరులు టీడీపీ కార్యాలయం వద్దకు చేరుకొని దాడికి దిగారు. ఇక కార్యాలయంపై దాడి చేసిన సమయంలో.. టీడీపీ కార్యదర్శి దొంతు చిన్నా నివాసంపరై వారు దాడికి పాల్పడేందుకు ప్రయత్నించారు. కానీ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వంశీ అనుచరులు అక్కడి నుంచి వెనుదిరిగారు. సాయంత్రం పార్టీ కార్యాలయానికి చేరుకొని ఈ దాడికి పాల్పడ్డారు.

దేవాలయాల్లో వీఐపీ దర్శనాలు: సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఇచ్చిన ఫిర్యాదుతో దాడికి పాల్పడిన వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి. అయితే జగన్ ప్రభుత్వ హయాంలో ఈ దాడులకు తెగ బడిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కానీ 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో ఈ కేసులో కదలిక ఏర్పడింది. ఆ క్రమంలో ఈ దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధమైంది.

### 'ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోంది'

దీంతో ముందస్తు బెయిల్ కోసం ఈ కేసులో నిందితులు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వాటిని హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు 89 మంది నిందితులుగా చేర్చారు. ఇదే కేసులో వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే ఏ 71గా ఉన్నారు. మరోవైపు ఈ కేసులో పలువురు ఇప్పటికే అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. దాంతో తమకు ముందస్తు బెయిల్ కోసం మిగిలిన వారు..హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ చుక్కెదురు కావడంతో.. వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. అక్కడ సైతం వారికి చుక్కెదురు అయింది.

## టకీ టకీమని ఢిల్లీలో పైసలు పడుతున్నయ్..! కాంగ్రెస్ రైతు భరోసాపై కేటీఆర్ సెటైర్లు..!

సమైక్య రాష్ట్రంలో మున్సిపాలిటీలు మురికి కూపాలుగా ఉండేవని.. బల్దియాలు అంటే ఖాయా.. పియా.. చల్దియా.. అనే సామెత ఉండేది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. తెలంగాణ భవన్‌లో జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక కేసీఆర్ పట్టణాల అభివృద్ధి కోసం ప్రత్యేక విజన్‌తో పని చేయాలని దిశా నిర్దేశం చేశారన్నారు. అందుకే ఆర్థిక ఇంజిన్లుగా ఉన్న పట్టణాలను, వాటిని సమగ్రంగా డెవలప్ చేయాలని అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. పట్టణీకరణ ఆపాలని కొన్ని దేశాలు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయన్నారు. పట్టణాల విస్తరణ ఆపడం వీలు కాదు.. కానీ ప్రభుత్వాలకు వాటిని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి మాత్రం అవకాశం ఉంటుందన్నారు. అందుకే ఆ దిశగా పదేళ్లు పనిచేశామన్నారు. చేసిన పనిని అభివృద్ధి నివేదికల రూపంలో ప్రజల ముందుంచామన్నారు.

డైలాగులు కొడితే కాదు..

పదేళ్ల పాటు జరిగిన పట్టణాలు అభివృద్ధి కేవలం డైలాగులు కొడితే కాలేదన్నారు. పక్కా ప్రణాళికతో పాటు అవసరమైన సంస్కరణలు, నిరంతర పర్యవేక్షణ అవసరమైన నిధులు అందించడం తదితర నిరంతర ఫోకస్‌తోనే తెలంగాణలోని పట్టణాలు ఈ రోజు మోడల్ పట్టణాలుగా తయారయ్యాయన్నారు. తెలంగాణ పట్టణాలకు పదేళ్లలో అనేక జాతీయ అవార్డులు దక్కాయన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపల్ చైర్‌పర్సన్లు కౌన్సిలర్లుగా పట్టణాల అభివృద్ధి కోసం పని చేశారన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి పూర్తి చేశారని చెప్పారు. పదవీ కాలం ముగిసిన చైర్మన్లు, కౌన్సిలర్లు ప్రజల్లోనే ఉండాలని.. మళ్లీ ఎన్నికలు వస్తే ప్రజలు గెలిపించుకుంటారన్నారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పరిపాలన వికేంద్రీకరణ కార్యక్రమాలు చేపట్టామన్నారు.

కొత్త జిల్లాలతో ప్రజల దగ్గరకు పాలన..

కొత్త జిల్లాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు పరిపాలన మరింత దగ్గరైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పట్టణాలతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా పెరిగిందన్న కేటీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే పట్టణాలు అభివృద్ధి కుంటుపడడంతో పాటు ప్రజల ఆస్తుల విలువ కూడా భారీగా పడిపోయిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన కొత్తగా కట్టాల్సింది పోయి హైడ్రా, మూసి ప్రాజెక్టుల పేరుతో కూలగొడుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని నడిపే వారి ఆలోచనలు సానుకూలంగా ఉంటే రాష్ట్రం, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గతంలో నల్లగొండ పట్టణాన్ని సమూలంగా అభివృద్ధి చేసిన మనల్ని కాంగ్రెస్ మంత్రులు

# మహాత్మా గాంధీ కాలనీలో గాంధీ వర్ధంతి



నల్లబెల్లి : నల్లబెల్లి మండల కేంద్రంలో మహాత్మా గాంధీ కాలనీలో హరిత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వైనాల మధు మాట్లాడుతూ మనం మన కోసం చేసేది మనతోనే అంతమవుతుంది. ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా నిలిచి ఉంటుంది. సత్యము అహింసలనే ఆయుధాలతో దేశానికి స్వరాజ్యం సంపాదించిన అగ్ర గన్యులు. సత్యాగ్రహం అనే నినాదాలతో తెల్లవారిని గడగడలాడించిన ధీశాలి. మహాత్మా గాంధీ అని తెలుపుతూ గాంధీ ఆశయ సాధనకు ప్రతి భారతీయుడు కృషి చేయాలని. ఈ కార్యక్రమంలో రాజ గౌడ్,హరీష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫైలేరియా వ్యాధి పై అవగాహన సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల : సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహము -1 విద్యార్థులకు ఫైలేరియా వ్యాది గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఫైలేరియా అనేది పరాన్నజీవుల వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ముఖ్యంగా ఫైలేరియా క్రిముల (ఫైలేరియల్ వర్మ్స్) ద్వారా సంభవిస్తుంది. వీటి సంక్రమణకు క్యూలెక్స్ దోమ కాటు వల్ల వస్తుంది. ఫైలేరియా వ్యాప్తి విధానం,దోమలు ఫైలేరియా లార్వాలను మానవ రక్తంలోకి ప్రవేశపెడతాయి. లింఫ్ నాళాలు కదలకుండా చేసి అవయవాలను పూతలా ఉబ్బించేస్తాయి. దీని వలన చాలా పెద్దగా వాపు శారీరక బాధలు ఏర్పడతాయి. ఫైలేరియా లక్షణాలు. రాత్రివేళలు ఎక్కువగా జ్వరం, చలి వణుకు,శరీర భాగాలలో స్వల్ప వాపు,ఒళ్లంతా నొప్పులు, తీవ్ర స్థాయిలో పదాలు చేతులు, గోళ్లు, పెద్దగా మారడం,శరీర అవయవాలు స్థిరంగా పెద్దవిగా మారడం, దీర్ఘకాలం చికిత్స తీసుకోకపోతే ముందుగా నడవడం కూడా కష్టం అవుతుంది. నివారణ చర్యలు.దోమల కాటు నివారించుకోవడం,శుభ్రత, పరిశుభ్రత పాటించడం. ప్రభుత్వాలు నిర్వహించే ఫైలేరియా నియంత్రణ కార్యక్రమాల్లో భాగంగా డిసెంబర్ డి.ఈ.సి మాత్రలు తీసుకోవడం.నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం (దోమల ఉత్పత్తిని తగ్గించేందుకు) ఫైలేరియా తక్షణ ప్రమాదం కలిగించే వ్యాధి కాదు కానీ దీర్ఘకాలికంగా శారీరక అవయవాలను తీవ్రంగా దెబ్బతీసే వ్యాధి. కాబట్టి దోమల నియంత్రణ, పరిశుభ్రత, ముందస్తు ఔషధాల ద్వారా దీన్ని నివారించుకోవచ్చు. అని సిద్దయ్య అన్నారు ఈ కార్యక్రమములో వసతి గృహ సంక్షేమ అధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

# చందా మల్లమ్మ నేత్రదానం - ఇద్దరు అంధులకు చూపు



వేముల : వేముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చందా మల్లమ్మ (85 సంవత్సరాలు) గురువారం మరణించడం తో ఆమె కుమారులు మల్లిరెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగ మల్లారెడ్డి, కోడళ్ళు పార్వతి, నాగ రత్నమ్మ, లీలావతి, మనవల్లు మల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి,మనవరాళ్లు మహేశ్వరి, డాక్టర్ సుకన్య, మారుతీ, వెన్నెల లు నేత్రదానానికి అంగీకరిస్తూ మల్లమ్మ మనవరాలు,ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రముఖ సర్జన్ డాక్టర్ సుకన్య సమక్షంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి గ్రామానికి వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించిన సమయంలో నేత్రదానం పై అవగాహన కలిగి మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇచ్చే బృహత్కార్యం కోసం 9966509364 లేదా 7093204537 లకు సంప్రదించి అంధరహిత సమాజం కోసం ప్రతి కుటుంబం నేత్రదానం పుణ్య కార్యాన్ని ఒక సంప్రదాయం గా అలవరచుకోవాలన్నారు.ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.



# జాతిపిత మహాత్మా గాంధీ త్యాగం చరిత్రలో అమరత్వం

## జాతిపితకు వైయస్సార్ సిపి పార్టీ నాయకులు ఘన నివాళి



పులివెందుల : దేశం కోసం తన జీవితాన్ని ధారపోసిన జాతిపిత మహాత్మా గాంధీ త్యాగం చరిత్రలో అమరత్వం గా నిలిచిపోయిందని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు గురువారం గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత జూనియర్ కాలేజ్ సమీపాన ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన శాంతి అహింస సమానత్వం అనుసరణీయ మార్గాలని సాగించారు. దేశ స్వాతంత్రం కోసం సర్వం త్యాగం చేసిన మహాత్మా గాంధీని అప్పటి ఆర్ఎస్ఎస్ నాయకుడు గాడ్సే పొట్టన పెట్టుకోవడం బాధాకరమన్నారు అయితే భారతదేశ చరిత్రలో జాతిపిత మహాత్మా గాంధీకి శాశ్వత యశస్సు ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ ,మైనార్టీ నాయకులు నూరుల్లా, ఒత్తూర్ రసూల్, అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, ఇతర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాధ బాలల సంక్షేమం కోసం మిషన్ వాత్సల్య

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి..



కడప : అనాధ బాలల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మిషన్ వాత్సల్య పథకాన్ని అమలు చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ వాత్సల్య పథక అమలు తీరు, బాల కార్మికులు ,బాల్య వివాహాలు,అడాప్షన్, చిన్నపిల్లల భిక్షాటన వంటి వివిధ అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ బాల కార్మికుల నిర్మూలన కోసం లేబర్ డిపార్ట్మెంట్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం సమన్వయంతో జిల్లాలో ఎక్కడ బాల కార్మికులు ఎక్కువగా పని చేస్తున్నారు, ఏ కారణాల చేత వారు బాల కార్మికులుగా మారుతున్నారు వంటి అంశాలపై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వారికి మిషన్ వాత్సల్య పథకం ద్వారా ఇచ్చే నాలుగు వేల రూపాలు సహాయం అందించి వారిని బడి బాట పట్టేలా పని చేయాలన్నారు. ప్రధానంగా లేబర్ శాఖ అధికారులు వ్యూహాత్మకంగా హోటల్స్, మెకానిక్ షాపుల పై నిరంతపు పర్యవేక్షణ వుంచి వారానికి నాలుగు సార్లు తనిఖీలు నిర్వహించాలన్నారు.జిల్లా లో భిక్షాటన చేసే హాట్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి ఎంతమంది పిల్లలు భిక్షాటన చేస్తున్నారో సర్వే చేసి వారికి మిషన్ వాత్సల్య పథకం ద్వారా స్పాన్సర్షిప్ అందించి బడి లో చేర్పించి వారి తల్లి తండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, దేవాలయాలయాలు వంటి ప్రాంతాల వద్ద నిఘా ఉంచాలన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలు అందరికీ తెలిసేలా జిల్లాలో విరివిగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. బాలల రక్షణ విషయంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న అన్ని శాఖ లకు ఐసిడిఎస్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.గ్రామ,మండల స్థాయిలో పోలీసు, వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ అధికారుల సమన్వయంతో బాల్య వివాహాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేక దత్తతల (అడాప్షన్) పై ప్రత్యేక దృష్టి సారించి,ఫీల్డ్ స్థాయిలోఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలన్నారు. అడాప్షన్ చట్టాలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, లేబర్ శాఖ అధికారి శ్రీకాంత్ నాయక్, జడ్పీ సీఈవో ఓబులమ్మ, పంచాయతీ రాజ్ శాఖ అధికారిని రాజ్యలక్ష్మి, డి.ఎస్.పి రమాకాంత్,విద్యా శాఖ, మిషన్ వాత్సల్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ లక్ష్య సాధనలో.. బ్యాంకర్ల సహకారం అవసరం

## ప్రత్యేక డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి..






కడప : ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో.. బ్యాంకర్ల ఆర్థిక సహకారం ఉంటేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన ప్రత్యేక డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ , డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి, బీసీ, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన నిరుద్యోగులకు వివిధ రకాల సెక్టార్ల ద్వారా ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సబ్సిడీ రుణాలను అందిస్తోందన్నారు. ఎస్సి కార్పోరేషన్ ద్వారా 810 యూనిట్లకు, బీసీ కార్పోరేషన్ ద్వారా 1863 యూనిట్లకు, కాపు సంక్షేమ కార్పోరేషన్ ద్వారా "చంద్రన్న స్వయం ఉపాధి" క్రింద 379 యూనిట్లకు, మైనారిటీ కార్పోరేషన్ ద్వారా 1723 యూనిట్ల ఏర్పాటు కోసం ఆయా శాఖలు ద్వారా రుణాలను మంజూరు చేయనుందన్నారు. మార్చి మాసంలో గ్రౌండింగ్ కానున్న ఈ యూనిట్లపై బ్యాంకర్లు, సంబందిత ఫైనాన్స్ కార్పొరేషన్ల అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. అపోబమ్స్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి, వారికి ఆర్థిక చేయుతనివ్వడంలో, ప్రభుత్వ ఆశయం నెరవేర్చడంలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. ఇవేకాకుండా కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక రకాలయిన సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అభివృద్ధి తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు, పిఎం విశ్వకర్మ వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లోని సచివాలయాల పరిధిలో బ్యాంకింగ్ సేవలను విస్తృతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్, ఆర్థిక లావాదేవీలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. సురక్షితమైన డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించాలని సూచించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ముందుగా డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం, నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, కెనరా బ్యాంకు ఏజిఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజిఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజామణి, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, ఎస్సి, మైనారిటీ కార్పోరేషన్ ఈడీ డా. వి.బ్రహ్మయ్య, బీసీ కార్పొరేషన్ ఈడీ జయసింహా, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, వివిధ బ్యాంకుల ప్రతినిధులైన జిల్లా మేనేజర్లు, ఆర్.ఎం.లు, తదితరులు పాల్గొన్నారు..

# రాయలసీమలో రాజధాని నిర్మిస్తే భూములు ఇచ్చేందుకు సిద్ధం

## మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్



వేంపల్లె : కూటమి ప్రభుత్వం రాయలసీమలో రాజధాని నిర్మిస్తే గట్టి భూములు ఇచ్చేందుకు రాయలసీమ వాసులు సిద్ధంగా ఉన్నారని పిసిసి మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ పేర్కొన్నారు. గురువారం వేంపల్లెలోని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి స్వగృహన్నికి మాజీ పిసిసి అధ్యక్షుడు సాకే శైలజానాథ్ విచ్చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమరావతి కోసం బుడద నేలల్లో, గుంతల్లో ఎందుకు కష్టపడుతున్నారని చెప్పారు. రాయలసీమ వాసులు కూడ హక్కు కలిగిన వాళ్ళమని కాబట్టి రాజధాని మాకు ఇవ్వాలని కోరారు. అమరావతిలో నగరం సృష్టించడానికి వందేళ్లు పడుతుందని చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నంత మాత్రాన అది నగరం కాదన్నారు. రాయలసీమ బిడ్డగా నేను అడుగుతున్నా రాయలసీమలో గట్టి నేలలాలు, చిరకాలం పాటి ఉండే నేలలను అమరావతి కోసం మేము భూములను ఇస్తామని చెప్పారు. రాయలసీమకు చరిత్ర అనేది ఉంది. పెద్ద పెద్ద సామ్రాజ్యాలు చూసిన ప్రాంతం అన్నారు. రాయలసీమలోని ఏ జిల్లాలోనైనా రాజధానిని తెచ్చి పెట్టితే సహకరిస్తానని చెప్పారు. కర్నూల్ లో బెంచ్ అవసరం లేదని హైకోర్టు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజా ఆరోగ్యాన్ని కూటమి ప్రభుత్వం దెబ్బతీస్తున్నట్లు చెప్పారు. ఎంబిబిఎస్ సీట్లు డబ్బులు ఉన్న వారికే కట్ట బట్టే ప్రయత్నం చేయడం జరుగుతున్నదని చెప్పారు. సూపర్ సిక్స్ అమలు చేసేందుకు కూటమి గానే ఎన్నికల్లో పోటి చేయడం జరిగిందని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలకు నరేంద్ర మోడీ, అమిత్ షా అనుమతి ఉంది కదా ఎందుకు సిఎం చంద్రబాబు అంతా ధైన్యంగా మాట్లాడుతున్నడని ఆయన ప్రశ్నించారు. ధైర్యంగా సూపర్ సిక్స్ పథకాలకు నిధులు మంజూరు చేయాలని నరేంద్ర మోడీని చంద్రబాబు నిలదీయాలని చెప్పారు. సిఎం చంద్రబాబుకు ప్రజలను మభ్య పెట్టే మాటలు మాట్లాడడం రాజకీయాల్లో మంచి పద్ధతి కాదని అన్నారు. ధైర్యంగా బిజెపిని నిలదీయండి మేము మీకు అండగా ఉంటామని చెప్పారు. రాష్ట్రంలో కూటమి పాలన పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారి పోయిందని, గాడిలో పెట్టేందుకు కొంత సమయం పడుతుందని, అంత వరకు సంక్షేమ పథకాలు అమలు చేయలేమని, ప్రజలపై పన్నుల భారం తప్పదని, సిఎం చావు కబురు చల్లగా చెప్పడం దురదృష్టకరమని మండిపడ్డారు. రాయలసీమకు నీటి అవసరాలు తీరిన తర్వాతనే మిగతా ప్రాంతాలకు నీటిని తరలించాలని కోరారు. సంపద సృష్టి కర్తలుగా చంద్రబాబు చెప్పుకోవడం జరిగిందని ఎద్దేవా చేశారు. సంపద ఉన్నది, లేనిది మీకు తెలవాలి అన్నారు. బటన్ నొక్కడం పెద్ద గొప్ప కాదు సృష్టించడమే గొప్పలు అని ఎన్నికల ముందు చెప్పుకోవడం జరిగిందని చెప్పారు. సంపదను సృష్టించేందుకు మార్గాలను వేతకాలని కోరారు. దావోస్ నుండి పైసా తీసుకొని రాక పోయిన తాము బాధపడలేదని చెప్పారు. ప్రజల ప్రక్షాన ఉండి పోరాటాలు చేస్తామని చెప్పారు. విలేకరుల సమావేశంలో పులివెందుల నియోజకవర్గం సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి, అనంతపురం మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, సుబ్రమణ్యం, రామకృష్ణ, తిరుపాల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, వేమయ్య, వేమా నాగరాజ, వెంకటేష్, రాజు, రమణ పాల్గొన్నారు.

# "స్వాధ్యాయ-2025" జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభం.

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న జేఎన్టీయూఏ వైస్ ఛాన్స్ లర్,సుదర్శన్ రావు.






అనంతపురం : అనంతపురం, రుద్రంపేటలోని పివికెకె డిప్లొమా కళాశాలలో "స్వాధ్యాయ-2025" పేరుతో రెండు రోజుల జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె ఎన్ టి యూ ఎ,వైస్ చాన్సలర్, హెచ్ సుదర్శన్ రావు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ, విద్యార్థుల్లో వైజ్ఞానిక ఆవిష్కరణలు, పరిశోధన ధోరణి పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమని, స్వాధ్యాయ అంటే స్వయంగా అధ్యయనం చేసుకోవడం అని వ్యాఖ్యానించారు. విద్యార్థుల ప్రాజెక్టులు అత్యంత సృజనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఉన్నాయని ప్రశంసించారు. డిప్లొమా విద్య ఉజ్వల భవిష్యత్తుకు బలమైన అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. డిప్లొమా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, స్వాధ్యాయను ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులు రూపొందించిన నమూనాలు రాష్ట్ర స్థాయిలో బహుమతులు గెలుచుకుంటున్నాయని తెలిపారు. ఈ ఏడాది 155 ప్రాజెక్టులు ప్రదర్శనకు వచ్చాయని, వాటిని వీక్షించేందుకు 3700కి పైగా విద్యార్థులు వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విచ్చేశారని వివరించారు.




**"స్వాధ్యాయ-2025"లో ముఖ్య ప్రదర్శన నమూనాలు:**






-స్మార్ట్ అగ్రికల్చర్ మానిటరింగ్ సిస్టమ్ ఖచ్చితమైన వ్యవసాయానికి భవిష్యత్ పరిష్కారం -ఇంటెలిజెంట్ హెల్త్‌కేర్ అసిస్టెంట్ ఎ ఐ,ఆధారిత ఆరోగ్య పర్యవేక్షణ వ్యవస్థ. ఫేస్ ఎమోషన్ రికగ్నిషన్ మానవ పరస్పర చర్యలో ఎ ఐ,వినియోగం. -వరద నిర్వహణ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ విపత్తు నివారణలో కీలకమైన పరిష్కారం -ఎలక్ట్రిక్ కార్ పర్యావరణ హితమైన భవిష్యత్ రవాణా పరిష్కారం -నదుల శుభ్రత బోట్ జల వనరుల పరిరక్షణకు వినూత్న ఆవిష్కరణ -ఉద్యోగ సమాచార పోర్టల్ ప్రతిభ మరియు అవకాశాల మధ్య గాపాన్ని తగ్గించే ప్లాట్‌ఫాం -ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి వ్యర్థాలను శక్తిగా మార్చే పరిష్కారం ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రత్యేక అధికారి ప్రొ. శ్రీనివాసులు రెడ్డి, డీన్ డా. సంతోష్ రెడ్డి, బాలాజీ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుబ్బారావు, అనురాగ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతి పిత అడుగు జాడల్లో నడవాలి



వేంపల్లె .: జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని టిడిపి నేత డాక్టర్. డివి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక పులివెందుల రోడ్డులోని డివి సుబ్బారెడ్డి ఆసుపత్రిలో జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్సీ వర్గీయులైన టిడిపి నేతలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని చెప్పారు. కాబట్టి ప్రతిఒక్కరూ జాతిపిత మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పట్టణ అధ్యక్షుడు ఆర్ వి రమేష్, మండల టిడిపి మాజీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, టిడిపి యూనిట్ ఇంచార్జ్ పోతిరెడ్డి శివ, ఏమి రెడ్డి కృష్ణారెడ్డి, భాను కిరణ్ రాయల్, గోపాల్ రెడ్డి, ప్రకాష్, సింగంశెట్టి సురేష్, బాబా, కరిముల్లా, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి లో త్యాగరాజ స్వామి ఆరాధన మహెూత్సవాలు...




వేంపల్లి **(కదిలించే వార్త) జనవరి 30:** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో త్యాగరాజ స్వామి ఆరాధన మహెూత్సవాలు బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగాయి. ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్త ,ఏవో రవికుమార్, సీఎంఓ అనిల్ కుమార్ రెడ్డి, లలిత కళ విభాగాధిపతి మొహిద్దిన్ ఖాన్ ,తదితర ఉపాధ్యాయులు ,విద్యార్థుల ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి వారి పంచరత్న కృతులను, దివ్య నామ సంకీర్తనలను ప్రదర్శించి అందరిని మంత్రముగ్ధులను చేశారు. గాత్ర ఉపాధ్యాయులు ఎం .జ్యోతిశ్వరన్, శ్రీ లక్ష్మీ లు ట్రిపుల్ ఐటీ విద్యార్థి బృందంతో

# దోమల నివారణకు ఫాగింగ్




పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 30:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు ఏరియా ప్రాంతాలలో దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ రాముడు పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని వెంకటాపురం వార్డు సచివాలయం నందు కమిషనర్.డి. రాముడు ఆదేశాలకు మేరకు సాయంత్రం దోమల నివారణ చర్యలలో భాగంగా వెంకటాపురం వార్డు సచివాలయ శానిటేషన్ సెక్రటరీ అయిన శ్రీమతి.లక్ష్మి ఆధ్వర్యంలో మునిసిపల్ సిబ్బంది ఫాగింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదానం



పులివెందుల **(కదిలించే వార్త) జనవరి 30:** పులివెందుల పార్నపల్లి రోడ్డు నందు కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో మాఘమాసం మొదటి గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు . అనంతరం ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు

## కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో
# మీ కలలను సాకారం చేసుకోండి


కెనరా బ్యాంకులో ఖాతాదారులకు మెరుగైన సేవలు

నూతనంగా పునరుద్ధరించిన కెనరా బ్యాంకు ను ప్రారంభించిన జనరల్ మేనేజర్



పులివెందుల : కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో మీ కలలను సాకారం చేసుకోవాలని తిరుపతి సర్కిల్ కార్యాలయ జనరల్ మేనేజర్ పాండురంగ మితంతయ్య అన్నారు గురువారం పట్టణంలోని పార్లపల్లి పార్నపల్లి రోడ్డు లో నూతనంగా పునరుద్ధరించిన కెనరా బ్యాంక్ ను జనరల్ మేనేజర్ పాండు రంగ మితంతయ్య, కడప ఏజయం మురళీ కృష్ణ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించే లక్ష్యంగా కెనరా బ్యాంకు కృషి చేస్తుందని, కెనరా బ్యాంకు ఆర్థిక సహకారంతో నీ కలలను సాకారం చేసుకోవాలని ఆయన అన్నారు. మా బ్యాంకులో కారు లోను, హౌసింగ్ లోన్, గోల్డ్ లోన్, సదుపాయం ఉందన్నారు. తక్కువ వడ్డీలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉన్నత చదువు రుణ సదుపాయం, ఎటువంటి తనకా లేకుండా రూ,,7.50 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు 0.50 వడ్డీ రాయితీ సౌకర్యం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంతకుముందుగా బ్యాంకు సిబ్బంది వారిని బ్యాండ్ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికి పూల బొకేలు అందజేశారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల బ్యాంకు చీఫ్ మేనేజర్ వి.కృష్ణ చైతన్య , సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, ఎరువుల దుకాణ యజమాని గంగాధర్ రెడ్డి, . బ్యాంకు సిబ్బంది, సి ఓ లు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు

## సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత
# సూపరింటెండెంట్ డి. వెంకటేశ్వర్లు మృతి..



కడప : సమాచార పౌర సంబంధాల శాఖ విశ్రాంత ఉద్యోగి డి.వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న కడప సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఎస్. మహబూబ్ బాషా, సహాయ సంచాలకులు పి. వేణుగోపాల్ రెడ్డి, ఏ ఈ ఐ ఈ శ్రీనివాసరావు, డివిజనల్ పౌర సంబంధాల అధికారులు డి. మస్తాన్ సాహెబ్, కె. సునీల్ సాగర్, సూపరింటెండెంట్ సరస్వతీ భాయి, పి ఆర్ ఓ రవి కుమార్, సీనియర్ అసిస్టెంట్ జయ శాంత షరీఫా, ఇతర సిబ్బంది గురువారం కడప లోని వారి ఇంటివద్ద వెంకటేశ్వర్లు భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ఓదార్పునిచ్చి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కాగా సమాచార పౌర సంబంధాల శాఖ, కడప ప్రాంతీయ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు.. సమాచార పౌర సంబంధాల శాఖలో టైపిస్టు నుండి వివిధ హొదాల్లో పనిచేస్తూ అధికారుల వద్ద మన్ననలు పొందారు..

## గండి క్షేత్రంలో తలనీలాలు
# కొబ్బరి చిప్పల వేలంపాట వాయిదా



చక్రాయపేట : గండిక్షేత్రం లొ గురువారం జరిగిన బహిరంగ వేలం పాట కార్యక్రమం వాయిదా వేసినట్లు గండి ఆలయ కమిటీ చైర్మన్ కావలి కృష్ణ తేజ , గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. తలనీలాల పోగు చేసుకునే హక్కులకు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు లకు ఒక సంవత్సరం కాలం హక్కు కు సంబంధించి గురువారం గండిక్షేత్రం లోని కార్యాలయం లో బహిరంగ వేలం పాట నిర్వహించగా, 14 మంది టెండర్లు వేశారని వారు తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లో టెండర్లు నిర్వహించగా టెండర్ల లో పాల్గొన్న టెండర్ దారులు హెచ్చు వేలంపాట పాడకపోవడంతో టెండర్లు వాయిదా వేసినట్లు వారు తెలిపారు. తదనంతరం టెండర్ తేదిని తొందరలో ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి , కడప దేవాదాయశాఖ ఇన్స్ పెక్టర్ సి. శివయ్య , మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి , సూపర్నెంట్ షరీఫ్ , గండి ఆలయ ఇన్స్ పెక్టర్ మురళి కృష్ణ, రవిచంద్రారెడ్డి , టెండర్ దారులు పాల్గొన్నారు.

# కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



వేంపల్లె : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను తీర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో నిర్వహించిన జీపు జాతా గురువారం వేంపల్లెకు చేరుకొంది. ఈ నేపథ్యంలో వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ కడపలో ఉక్కు పరిశ్రమ నిర్మించేందుకు బిజెపి, టిడిపి, వైసీపీ ప్రభుత్వాలు సాకులు చూపడం జరిగిందని చెప్పారు. ఎన్ డిఏ లో భాగస్వామ్యంగా ఉన్న టీడీపీ పార్టీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ఉక్కు పరిశ్రమను కడప జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఉక్కు కర్మాగారం కోసం ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని ఆయన చెప్పారు. ఢిల్లీ పీఠం కదిలేందుకు సిపిఎం పార్టీ చేసే పోరాటాల్లో పాలు పంచుకోవాలని కోరారు. అనంతరం సిపిఎం సభ్యుడు బైరవ ప్రసాద్ మాట్లాడుతూ కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేస్తే దాదాపు లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశాలు ఉంటాయాని చెప్పారు. రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలు శంకుస్థాపనలకే పరిమితం అయినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యవర్గ సభ్యుడు అన్వేష్, సిపిఎం పార్టీ నాయకులు చాన్ బాష, రఘు, రమణయ్య, రాజమణి, రామప్ప సురేష్ పాల్గొన్నారు.

# సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితం

జనసేన పార్టీ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లె:: సత్యం, అహింస మార్గాలే మహాత్మా గాంధీ జీవితమని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ అన్నారు.గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక వేంపల్లి పట్టణంలోని కార్యాల యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోమ యోధుడు మహాత్మా గాంధీ అని చెప్పా రు.జీవితాంతం సత్యం, అహింస తో పాటు సర్వజీవులందు ప్రేమ చూపాలని చెప్పిన గొప్ప వ్యక్తి జాతి పిత మహాత్మా గాంధీ అని కొనియాడారు.సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గం లో పోరాడి యావత్ భారత దేశ జాతికి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతి పిత మహా త్మా గాంధీ అని అన్నారు.ఎందరో దేశ భక్తుల ప్రాణ త్యాగ ఫలంతో నేడు మనకు స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు.స్వేచ్ఛా భార తం కోసం అమరులైన వీరు లందరికీ అమర వీరుల సంస్మరణ దినోత్స వంగా ఘన నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకుడు నాగ మల్లికార్జున, గంగులయ్య, నారాయణరెడ్డి, శివశంకర పాల్గొన్నారు

# పులివెందుల అభివృద్ధిని అడుగడుగునా అడ్డుపడుతున్నది కూటమి ప్రభుత్వ నాయకులే

మెడికల్ కాలేజీకి వచ్చిన 50 సీట్లను వెనక్కు పంపించిన ఘనత కూడా మీదే

బీటెక్ రవి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

అభివృద్ధి అంటే వైయస్, వైయస్ అంటే అభివృద్ధి వైకాపా నాయకులు



పులివెందుల: పులివెందులలో అడుగడుగునా అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నది టిడిపి నాయకులేనని, మెడికల్ కాలేజ్ కు వచ్చిన 50 సీట్లు వెనక్కి పంపించిన ఘనత కూడా కూటమి ప్రభుత్వం దేని, అభివృద్ధి అంటే వైయస్, వైయస్ అంటే అభివృద్ధి అని, పులివెందులలో జరిగిన 800 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు మీకు కనిపించలేదా అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోళ్ల భాస్కర్ లు ప్రశ్నించారు. ఈ సందర్భంగా గురువారం జగన్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు 90% పూర్తి అయ్యాయన్నారు. ఉన్న 10 శాతాన్ని ఎనిమిది నెలలు గడిచినా కూడా మీ ప్రభుత్వంలో మీరు ఒరగబెట్టింది ఏమిటి అని వారు ప్రశ్నించారు. నిన్న కలెక్టర్కు పట్టణంలో నిలిచిపోయిన అండర్ డ్రైనేజీ, రోడ్డు విస్తీర్ణత, సెంటర్ బోలె వార్డు పనులు పెండింగ్లో ఉన్న పనులను పూర్తిచేయాలని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇంటింటికి వెళ్లి రేషన్ బండ్ల ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రేషన్ తెచ్చుకునేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు, నాలుగు రోజులు కన్నా డీలర్లు ఎక్కువ ఇవ్వడం లేదని వారన్నారు. ఇవన్నీ రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారంటే ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. కరోనా కష్ట కాలంలో రైతులు తాము పండించిన చీని అరటి పంటలను కొనుగోలు చేసే దిక్కు లేక, లబోదిబోని రైతన్నలు అంటూ ఉంటే వారి బాధను గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప లకు చెప్పి లారీలు, ఏర్పాటుచేసి వారి తోటలలో పండించిన పంటలను కొనుగోలు చేసి వారి అకౌంట్లో 11 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ఇక్కడే గాని అవినీతికి తావు లేకుండా రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు.జగనన్న కాలనీలో నిలబడిపోయిన ఇండ్ల నిర్మాణాలు మీ ప్రభుత్వంలో పూర్తి చేయాల తప్ప లబ్ధిదారులకు మళ్లీరెండు సెంట్లు మూడు సెంట్లు స్థలం ఇస్తానని చెప్పడం వద్దూరంగా ఉందన్నారు. పులివెందులలో నిలిచిపోయిన పనులను మీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి నిధులు తీసుకురావాలన్నారు. సింహాద్రిపురం మండలంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్ 90% గత ప్రభుత్వంలో పనులు పూర్తయితే ఈ ప్రభుత్వంలో 10% పనులు పూర్తి చేసేందుకు 8 నెలల పైన పట్టిందన్నారు. ఈ ఎనిమిది నెలల కూటమి ప్రభుత్వంలో పులివెందుల నియోజకవర్గంలో మీరు అభివృద్ధి చేసింది ఏమిటో చెప్పాలని వారి ప్రశ్నించారు. టిడిపి నాయకులు నిజానిజాలు తెలుసుకొని వాస్తవాలుమాట్లాడాలని వారన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఆర్టీసీ బస్టాండ్, రాణి తోపు, మినీ సెక్రటేరియట్, మున్సిపల్ కార్యాలయం, మెడికల్ కళాశాల, సెంటర్ బోలె వార్డ్, ఏపీ కార్ల అగ్రికల్చర్ ఆర్టికల్చర్ కళాశాలలో, ఉలిమెల్ల రోడ్డులో ఉల్లిమిళ్ళ లేక్, వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా ఆదిత్య బిర్లా ఫ్యాక్టరీని నిర్మించడం జరిగిందన్నారు. ఇవన్నీ అభివృద్ధి పనులు కాదా మీకు కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ నిధులతో బోర్లు వేస్తే అవి మీ సొంత డబ్బులు పెట్టి వేపించుకున్నట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. మీకు చేతనైతే నిధులు తెప్పించి పులివెందులను బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో రసూల్, తదితరు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని ప్రతి పేదవానికి రెండు
# సెంట్లు స్థలం ఇవ్వాలని సిపిఐ పార్టీ ధర్నా...



కనేకల్ : కనేకల్ భారత కమ్యూనిస్టు పార్టీ సిపి ఐ అనంతపురం జిల్లా కనేకల్ మండలం లో రాష్ట్ర పార్టీ సిపిఐ పిలుపు మేరకు మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ మాట్లాడుతూ, కనేకల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఇంటి స్థలం లేనివారిని గుర్తించి సమాచారం స్వీకరించారు, ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేము అధికారంలో వస్తే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణంలో రెండు సెంట్లు ప్రతి పేదవానికి అర్హులకు ఇస్తామని హామీ ఇచ్చినారు ,మన రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ఓట్ల వేసి అత్యధిక మెజార్టీతో కూటమి ప్రభుత్వం గా ఏర్పడి అధికారం పీఠం ఎక్కి ఆరు నెలలు ప్రభుత్వం సభలలో ఎక్కడ కూడా ఇచ్చిన హామీని ఇంటి స్థలాలు విషయం ప్రస్తావించకుండా చాలా బాధాకరం కాబట్టి ఏపీ రాష్ట్రమంతటా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలం లేని ప్రతి లబ్ధిదారునికి ఇంటి స్థలం ఇవ్వాలని మండల ఎమ్మార్వో కార్యాలయం నందు లబ్ధిదారులని తీసుకొని వారి అర్జీలను ఎమ్మార్వో కి సమర్పించాలని ఆదేశించడం జరిగింది, ఇంటి స్థలం తో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని సిపి ఐ పార్టీ డిమాండ్ గత ప్రభుత్వము 30 లక్షలు ఇండ్లు ఇస్తామని ప్రతి పేదవానికి అందిస్తామని నమ్మ పలికి ఇంటి స్థలాలు ఇచ్చారు కానీ వాగులో వంకల్లో ఇచ్చి ఉపయోగం లేని చోట ఇవ్వడంతో ఏ ఒక్కరు కూడా ఆ స్థలాలలో నిర్మాణాలు చేపట్టలేదు కాబట్టి గత ప్రభుత్వం చేసిన తప్పే అలాంటి తప్పు మీరు చేయకుండా ప్రస్తుత ఎన్డీఏ కూటమి ప్రభుత్వంఊరి దగ్గరలో ఉన్నపొలం కొని లేఅవుట్ చేసి ప్లాట్లు వేసి నీటి సౌకర్యము విద్యుత్ సౌకర్యము రోడ్లు సౌకర్యము కల్పించి ప్రతి లబ్ధిదారునికి ఇవ్వాలి, అందులో భాగం మన రాష్ట్రంలో రేషన్ కార్డ్ లేని వారికి తక్షణమే రేషన్ కార్డు ప్రక్రియ చేపట్టి రేషన్ కార్డు ప్రతి పేదవానికి ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాం, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు కనేకల్ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్, కనేకల్ మండల సహాయ కార్యదర్శి ఎస్ బషీర్, కనేకల్ పట్టణ ఇంచార్జ్ జిఎం భాష ఇన్సాఫ్ ,కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాకిడి జిలాన్ , కనేకల్ పట్టణ మైనార్టీ నాయకులు మన్సూర్, టైలర్ ఇషాక్, ఫారూఖ్ ఖాజా పీర్, ఏపీ దళిత హక్కుల మండల కార్యదర్శి ఎస్సీ జనార్ధన్, మహిళ ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల సహాయ కార్యదర్శి1 ఎం శర్మాస్ బి, అధ్యక్షురాలు పి హసీనా, కోశాధికారి బి లలిత, 2సహాయ కార్యదర్శి బి పద్మ ,మరియు లబ్ధిదారులు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



వరంగల్ : కాశీబుగ్గ శివాలయం గుడి ఆవరణలో జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడూతూ భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలకపాత్ర పోషించి మహాత్మా గాంధీ దేశంలోని పలు ప్రాంతాలతో ప్రత్యేక అనుబంధం ఉంది. అందులో హైదరాబాద్ కూడా ఉంది. భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్యం వస్తే.. హైదరాబాద్ రాష్ట్రానికి మాత్రం 1948 సెప్టెంబర్ 17న స్వేచ్ఛ లభించింది. హైదరాబాద్ ప్రాంతం నిజాం పాలనలో ఉన్నప్పటికీ.. జాతిపిత మహాత్మా గాంధీ జ్ఞాపకాలతో హైదరాబాద్‌కు ప్రత్యేక సంబంధం ఉంది.తెలంగాణలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మూసీ పునరుజ్జీవంలో భాగంగా బాపూ ఘాట్ వద్ద గాంధీ సరోవర్ ప్రాజెక్టు అభివృద్ధి చేయాలని చూస్తుంది. బాపూఘాట్‌ను ప్రపంచ స్థాయిలో గాంధీ తాత్వికతను చాటిచెప్పే కేంద్రంగా తీర్చిదిద్దాలని భావిస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ స్థానిక కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, చాగంటి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తత్తర లక్ష్మణ్,ధూపం సంపత్, జన్ను అరుణ్,జన్ను రవి,బిల్లా శ్రీకాంత్,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోరింటల్ రాజు, కోదాడ అనిల్, కరాటే ప్రభాకర్,జన్ను శ్యామ్,ఎండి అమిన్,ఎండి ఇమ్రాన్, చంద్రమౌళి,వేణు, అంజయ్య,యాదగిరి,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో ఆకట్టుకున్న ధర్మవరం
# శ్రీ లలిత నాట్య కళానికేతన్ ప్రదర్శన.



ధర్మవరం, (: శ్రీశైలం లో జనవరి 28, 29 తేదీలలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయం ఆహ్వాన మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మనకు చెందిన శ్రీ లలిత నాట్య కళానికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమలా బాలాజీ వారి శిష్య బృందం ధర్మపతంలోని బ్రమ్హరి వేదికపై 40 మంది శిష్య బృందంతో నిర్వహించిన నాట్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. నాట్య ప్రదర్శనలో శివనామ నృత్యములు దేవి నాట్యములు ప్రదర్శించిన తీరు అందరిని ముగ్ధుల్ని చేసింది. ప్రేక్షకుల చప్పట్లు మారుమోగాయి. అదేవిధంగా బాబు బాలాజీ కుమార్తెలు హర్షశ్రీ రామ లాలిత్యా చేసిన జంట నాట్యములు ప్రేక్షకులను, వీక్షకులను, ఎంతగానో అలరించాయి. అనంతరం ఆలయ పిఆర్ఓ శివారెడ్డి చేతులమీదుగా అందరికీ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లు కూడా పంపిణీ చేశారు. నాట్య ప్రదర్శన చేసిన 40 మందిని ప్రత్యేకంగా వీఆర్వో శివారెడ్డి అభినందన శుభాకాంక్షలు తెలిపి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రెండు రోజుల కార్యక్రమం కొరకు ధర్మవరం నుండి 200 మంది పిల్లల తల్లిదండ్రులు రావడం కూడా జరిగిందని బాబు బాలాజీ తెలిపారు. దేశ, రాష్ట్ర, జిల్లాల వారీగా తమ ప్రదర్శనను ఇవ్వడం జరుగుతోందని, భారతీయ సంస్కృతి కలలను విస్తరింప చేయడమే మా ధ్యేయము అని బాబు బాలాజీ తెలిపారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో... విద్యార్థులకు
# " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన.



అనంతపురం : జిల్లా ఎస్పీ,పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు పాఠశాలల విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై అవగాహన చేశారు. ఈసందర్భంగా ఆయా సి.ఐ లు మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండీ సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనకు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సి.ఐ లు తెలియజేశారు.

## ఫిబ్రవరి 3వ తేదీ న,భగత్ సింగ్ ఆటో డ్రైవర్ యూనియన్
# ఆధ్వర్యంలో ధర్నాను విజయవంతం చేయండి.



అనంతపురం : ఫిబ్రవరి 3వ తేదీ భగత్ సింగ్ ఆటో డ్రైవర్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీస్ దగ్గర ధర్నాని జయప్రదం చేయాలని పోస్టర్ విడుదల సీఐటీయూ,అనుబంధం అనంతపురం నగరంలో దాదాపు 20 వేల మంది ఆటో డ్రైవర్లు ఉన్నారు ఇప్పుడున్న పరిస్థితులలో ఆటో డ్రైవర్ కుటుంబం గడవంగానే కష్టంగా ఉంది, ఇలాంటి తరుణంలో రాపిడో అనే ప్రైవేట్ సంస్థ నీ నగరంలోకి తీసుకొచ్చారు గంటల తరబడి ఆటో స్టాండ్ లో కిరాయి కోసం వేచి ఉంటున్న పరిస్థితిలో ఈ పరిస్థితులలో వేరే ఆటో వచ్చి రాపిడో అని ప్యాసింజర్ ని పిలుచుకొని వెళ్లే సమయంలో డ్రైవర్ కి డ్రైవర్ కి మధ్య ఘర్షణ వాదన ఏర్పడుతుంది ఈ యాప్ వల్ల సాధారణ ఆటో డ్రైవర్లు సంపాదన లేకుండా కృంగిపోతున్నారు అందువల్ల ఆటో డ్రైవర్లకు సమస్యనుగా మారిన ఈ రాపిడ్ మహామారిని తక్షణమే అనంతపురం నగరం నుంచి బహిష్కరించాలని ఫిబ్రవరి మూడో తేదీ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ముత్తుజ గారు వెంకట్ నారాయణ గారు ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ అజం బాషా కార్యదర్శి ఆదినారాయణ రెండో పట్టణ కార్యదర్శి ఎన్టీఆర్ శీన, అధ్యక్షులు నాగరాజు, ట్రెజరర్ రామలింగారెడ్డి .ఆటో యూనియన్ నాయకులు, ఉలిగప్ప, గఫూర్, బంగారు నాగరాజు, శివ, సీనా, ఇర్ఫాన్, నిజాం, నాగేంద్ర, మరి స్టాండలీడర్లు డ్రైవర్లు పాల్గొన్నారు..

## గుంతకల్లులో సైబర్ నేరాలపై
# అవగాహన కల్పించిన పోలీసులు.

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో... సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన.



అనంతపురం : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో... గుంతకల్లు పట్టణం 10వ,వార్డులో టూటౌన్ సి.ఐ మస్తాన్ ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు , 10 లక్షలు పెట్టుబడి పెడితే 10 కోట్లు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ , తదితర సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు.అంతేకాకుండా.రోడ్డు సేఫ్టీ, మత్తు పదార్థాలు-అనర్థాలపై చైతన్యం చేశారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా అంతటా
# ఏక కాలంలో పోలీసుల, సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్.

-గంజాయి, తదితర నిషేధిత పదార్థాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు.



అనంతపురం : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో పోలీసులు జిల్లా అంతటా ఏక కాలంలో సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు. తెల్లవారుజామున 5 గంటల నుండీ ఉదయం 7 గంటల వరకు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిల్లోని జాతీయ/ రాష్ట్రీయ/ జిల్లా రహదారులపై తనిఖీలు కొనసాగాయి. గంజాయి, తదితర నిషేధిత పదార్థాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. టూవీలర్లు, ఆటోలు, కార్లు, లారీలు, లగేజీ వెహికల్స్ లలో చెకింగ్స్ నిర్వహించారు.

## ప్రజలు... రోడ్డు భద్రతా నిబంధనలు పాటించేలా సమిష్టిగా చైతన్యం తెద్దాం.

-కళ్యాణదుర్గం అర్బన్ సి.ఐ యువరాజు పిలుపు.


-జిల్లా ఎస్పీ ఆదేశాలతో కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన.




అనంతపురం : రోడ్డు ప్రమాదాల పర్యవసనాలపై ప్రజలకు అవగాహన చేసి రోడ్డు భద్రతా నియమాలు పాటించడంపై సమిష్టిగా చైతన్యం తెద్దామని కళ్యాణదుర్గం అర్బన్ సి.ఐ యువరాజు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఆదేశాలతో కళ్యాణదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాల పాటింపు వాహన చోదకుల ప్రాణాలకు శ్రీరామ రక్ష అన్నారు. హెల్మెట్ ...సీటుబెల్టు ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ వెళ్లరాదని, తదితర నిబంధనలు పాటించాలన్నారు. ప్రజల్లోకి ఇవన్నీ తీసుకెళ్లడంలో యువత, విద్యార్థులు కీలక పాత్ర పోషించి రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఏ ఎం వి ఐ, లహరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారి ఎదుటనే విలేకర్లపై దాడికి యత్నం....

వార్తలు రాయడం ఆపకపోతే అంతు చూస్తారని బెదిరింపులు...


GOVERNMENT OF ANDHRA PRADESH
APTC FORM-10

| | |
|---|---|
| Challan No: 81389697732024 | Challan Creation Date & Time: 28/01/2025 5:53:27 PM |
| Status: | Payment Transaction Successful |
| Treasury/PAO Code:8101 | STO: DTAO-Anantapur |
| CFMS Transaction ID: | 80196428362024 |
| Service: | 7067-Compounding Fee other receipts |
| Major Head: | 0406 Forestry and Wild Life |
| Sub-Major Head: | 01 Forestry |
| Minor Head: | 800 Other Receipts |
| Group Sub-Head: | 00 Not Applicable |
| Sub-Head: | 04 Compounding Fees |
| Detailed Head: | 001 Other Receipts |
| Sub-Detailed Head: | 000 Not Applicable |
| Charged/Voted: | V |
| Non-Contingency/Contingency: | N |
| Amount Rs: | 10000.00 |
| Amount In words Rs: | Ten thousand only |
| Purpose: | Towards being the Charges for Collection of C Fees |
| Remitter's Name & Address: | SIMCO Building Blocks, SIMCO Building Blocks, AACE Bricks factory, Kallumadi Village, Singanamala Mandal |
| Remitter's Mobile Number | 7893868626 |
| DDO Code: | 10010402002 O/o DFO ANANTHAPURAM |
| Bank Reference Number: | CPAETCGOZ2 |
| Payment Date: | 28/01/2025 |
| Received Rs: | 10000.00 |

Note:This Challan does not need enfacement of the treasury

గార్లదిన్నె : గార్లదిన్నె మండలంలోని ఇల్లూరు గ్రామ పరిసరాలలో గల బొగ్గుల బట్టీలను తనిఖీ చేయడానికి సంబంధిత అటవీశాఖ బీట్ ఆఫీసర్ వెళ్లగా విషయం తెలుసుకున్న ఇద్దరు పత్రికా విలేకరులు ఘటనా స్థలంలోకి వెళ్ళగా అప్పటికే అదే ప్రాంతం ఉన్నటువంటి సుధాకర్ అనే వ్యక్తి గత కొద్ది రోజులుగా వారి పత్రికలలో తన గురించి వార్తలు రాస్తున్నారంటూ ఇద్దరి విలేకరులతో దుర్భాషలాడుతూ తీవ్ర వాగ్వాదానికి దిగి దాడికి యత్నం చేసినట్టు తెలుస్తోంది. గత కొద్ది రోజులుగా ఇల్లూరు గ్రామంలోని కొందరు దళితుల భూముల విషయంపై తమ పత్రికలలో వరుస కథనాలు రాగ ఆ వార్తలు తన గురించి రాశారని, ప్రత్యక్షంగా వారిపై సుధాకర్ అనే వ్యక్తి దాడికి పాల్పడ్డారని సదరు విలేకరులు తెలియజేయడం జరిగింది. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు నీవెందుకు మాపై దాడికి యత్నం చేస్తున్నావని ఏదైనా ఉంటే అధికారుల ఎదుట తేల్చుకోవాలని విలేకరులు సదరు వ్యక్తిని ప్రశ్నించగా మీరు అనవసరమైన విషయాలలోకి తలదూరుస్తున్నారు అని ఇక్కడితో ఆపకపోతే మీ అంతు చూస్తానని, నేను ఏం చేసినా నన్ను ఎవరు ఏం చేయలేరని, నేను తలచుకుంటే మీ గ్రామంలో కూడా మీపై దాడి చేయగలనని అటవీశాఖ అధికారి ఎదుటనే ఆ వ్యక్తి సదరు విలేకరులపై దాడి చేయబోయాడని విలేకరులు తెలియజేయడం జరిగింది. ఈ ఘటనలో అనుమతులు లేని చెట్లను కొట్టి బొగ్గు తయారికి వాడుతున్న బట్టి యజమానికి అటవీ శాఖ అధికారి పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు తెలియజేశారు..



## జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి

- టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి

- 2025 డైరీ ఆవిష్కరణ

- జర్నలిస్టుల సమస్యలపై చర్చ



హనుమకొండ :జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తానని, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి తెలిపారు. గురువారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన ఐజేయు 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా కమిటీ హాజరు కాగా డైరీ ని ఆవిష్కరించి, జర్నలిస్టు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, జాతీయ నాయకుడు దాసరి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు గాడేపల్లి మధు, కంకణాల సంతోష్,గడ్డం కేశవమూర్తి, వల్లాల వెంకటరమణ, తోట సుధాకర్, నల్లాల బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులు. ఈ సి మెంబర్లు అల్లె రామారావు, ఓదెలు, గన్ను సంతోష, రాజేందర్, నయీమ్ భాష, జర్నలిస్ట్ మిత్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘన నివాళి.

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్.



పరకాల : జాతిపిత మహాత్మా గాంధీ అహింసా పోరాటం ఆదర్శనీయమని, ప్రపంచాని కంతటికి చాటిన ఘనత మహాత్ముడిదని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతి సమగ్రత, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ మార్గం ఆదర్శణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ వంటేరు రామ్మూర్తి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నాలగోనాథ్, చందుపట్ల రాఘవరెడ్డి, పసుల రమేష్, మార్క రఘుపతి గౌడ్, పబ్బ శ్రీనివాస్, లక్కం వసంత, ఉడుత అరుణ్, గొట్టి రమేష్ ,దుప్పటి రాజేష్, మార్క రజనీకాంత్, ఎండి అలీ, సూదమల్ల కిషోర్, ఎండి సాధిక్ పాషా, బొచ్చు జెమిని, అనిల్ ,సుధీర్ బాబు, కిషన్, బొచ్చు కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# తుంగభద్ర నుంచి చిత్రావతికి నీళ్లు తెప్పించిన ఘనత వైఎస్ అవినాష్ రెడ్డిదే




లింగాల : ఎంపీ కాకముందే రైతుల సమస్యలు తెలుసుకుని అనంతపురం కు పాదయాత్ర చేసిన ఘనత కూడా ఎంపీ దే 365 రోజులు రైతులకు నీరు ఇచ్చిన గొప్ప వ్యక్తి వైస్ జగన్మోహన్ రెడ్డి 2014లో సొంత నిధులు తో పులివెందుల ప్రాంతాలకి పైప్లైన్ ద్వారా సాగునీరు అందించిన ఘనత వైఎస్ఆర్సిపి దే లింగాల మండల వైకాపా నాయకులు పేర్కొన్నారు . సందర్భంగా పులివెందుల జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పులివెందుల రూరల్ బిటెక్ రవి నువ్వు పులివెందుల అసెంబ్లీ రాజకీయాలకు క్రొత్త కావచ్చు మా నాయకుడు అవినాష్ రెడ్డి లింగాల మండలం నుంచే రాజకీయ ఆరంగ్రేటం చేసి రైతుల సమస్యలు తెలుసుకుని చిత్తశుద్ధితో ఆయన ఎంపీ కాకమునుపే నియోజకవర్గం రైతులకు నీళ్లు ఇప్పించాలనే సంకల్పం తో పులివెందుల నుంచి అనంతపురం కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేసి తుంగభద్ర నుంచి చిత్రావతి కి రైతులకు నీళ్లు తెప్పించిన ఘనత మా నాయకుడిది అలాగే లింగాల కుడికాలువ వద్ద రైతుల కోసం పూడిక తీత, తుంపెర డీప్ కట్ దగ్గర స్వంత నిధులతో రైతుల కోసం షెడ్ నిర్మించి మన నీటి వాటా కోసం తుంపెర డీప్ కట్ దగ్గరే రాత్రి పగలు జాగరణ చేయడానికి ఎంపీ నిధుల ద్వారా షెడ్ నిర్మించడం జరిగింది ,ఆవిధంగా నీటిని తెచ్చుకొనే పరిస్థితి నుంచి చిత్రావతి లోనే 10 టీఎంసీ ల నీరు నిల్వ ఉంచి 365 రోజులు రైతులకు కాలువల ద్వారా నీరు అందించిన ఘనత మా నాయకులు జగన్ మోహన్ రెడ్డి , అవినాష్ రెడ్డి గార్లదే , గత 2014 మీ ప్రభుత్వం హయాం లో రైతుల కోసం ప్రభుత్వం పూర్తి చేయలేని పైప్ లైన్ పనులను తన స్వంత నిధులతో దాదాపు రెండు కోట్లు ఖర్చు పెట్టి తాతిరెడ్డి పల్లి, కోమనూతల, ఎగువపల్లి, దిగువపల్లి, మురారి చింతల, లోపట్నూతల గ్రామాల రైతులకు పైప్ లైన్ లు వేసి సాగు నీరు అందించిన ఘనత మా నాయకుడిది , అరటి రైతులకు 2016 -17 సమయం లోనే టన్ను కు 20 వేలు పై చిలుకు ధర లభించింది, ఎప్పుడైనా రైతు ల పంట మార్కెట్ కు అనుగునంగా ధరలు ఉంటాయి , అరటి కి చీని కి తేడా తెలయని నువ్వు అరటి ధరల గురించి మాట్లాడితే ఎలా, అరటి రైతుల కోసం జగన్ మోహన్ రెడ్డి కోట్లు వెచ్చించి 95 శాతం పనులు చేసి శీతల గిడ్డంగి నిర్మిస్తే ఇంకో 5 శాతం పనులు పూర్తి చేసి దాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురాలేని నువ్వు రైతుల గురించి మాట్లాడటం సిగ్గుచేటు , కమిషన్ లు వచ్చే మాట వాస్తవం అయితే ఈ రోజు అరటి కి ఉన్న రేట్ ను అలాగే కొనసాగించి కమిషన్ లు తీసుకోలేదని నిరూపించు, ఎప్పుడైతే వచ్చే నాలుగు సంవత్సరాల కాలం అరటి రేట్ తగ్గితే అప్పుడు నువ్వు కమిషన్ తీసుకున్నట్లే అని ప్రజలు భావించ వలసి వస్తుంది , ఈ సవాలు ను స్వీకరించగలవా, మార్కెట్ రేట్ అనేది డిమాండ్, పంట దిగుబడి మీద ఆధారపడి ఉంటుంది ఇకనైనా కమిషన్ లు అంటూ మాట్లాడటం మానుకో ,పులివెందుల నియోజకవర్గం లో చీని రైతుల కోసం చీని ధరల రేట్ పై ఉన్న దళారుల చూట్ కూడా లేకుండా చేసి మార్కెట్ యార్డ్ నిర్మించి రైతు లే స్వంతంగా మార్కెటింగ్ చేసుకునేలా చేసిన ఘనత జగన్ సార్, అవినాష్ రెడ్డి సార్ దే,నీకు జూదం, కోడి పందేలు, మట్కా దోపిడీ ల పై ఉన్న అవగాహన రైతుల పక్షాన పోరాడటం పైన ఉండదు అన్న మాట అక్షర సత్యం ఊరికే అధికారం ఉంది కదా అని కల్లబొల్లి మాటలు అసత్య ఆరోపణలు చేయడం మానుకోని చిత్తశుద్ధి తో పనిచేయాలని హితవు పలికారు .ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ బాబు రెడ్డి , వెలిదండ్ల సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, చిన్నకూడాల సర్పంచ్ నాగేంద్రనాథ్ రెడ్డి, మాజీ సింగిల్ విండో మల్లికేశవా రెడ్డి, రామట్ల పల్లి జగన్ మోహన్ రెడ్డి,పెద్దకుడాల కృష్ణారెడ్డి, ఇంటేపల్లి మధు సూధన్ రెడ్డి మండల యూత్ నాయకుడు మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ గాంధీకి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా


420 రోజుల కాంగ్రెస్ పాలనపై 420 మోసాలపై మహాత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేత.





పరకాల : మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా సంగెం మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు ఈ అసమర్ధ ప్రభుత్వం కళ్ళు తెరిపించి ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించి ఈ చేతకాని కాంగ్రెస్ సర్కారుకు బుద్ధి ప్రసాదించి. ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాపాడాలని మహత్మ గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందచేసారు.

## ఏపీలో ఈ గవర్నెన్స్ వాట్సాప్ పాలన ప్రారంభం




అమరావతి : రాష్ట్ర ప్రజలకు త్వరితగతిన మొబైల్ ద్వారా సేవలు అందించేందుకు ఉద్దేశించిన ఈ గవర్నెన్స్ వాట్సాప్ సేవలను ఏపీ ప్రభుత్వం ప్రారంభించింది. గురువారం ఉండవల్లిలోని ప్రజాదర్బార్ కార్యాలయంలో మంత్రి లోకేష్ ఈ గవర్నెన్స్ వాట్సాప్ పాలనను ఆవిష్క రించారు. తొలి దశలో 161 ప్రభుత్వ సేవలు అందిం చనున్నామని మీడియా సమావేశంలో మంత్రి వెల్లడించారు. వాట్సాప్ ద్వారా పౌరులకు సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ సమాచారం కూడా చేరవేస్తామని అన్నారు. ఈ సేవల కోసం ప్రభుత్వం అధికారికంగా వాట్సాప్ నంబరును 91 95523 00009 ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. రెండో దశలో 300కు పైగా సేవలు అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు. రెండో విడతలో వాట్సప్ గవర్నెన్స్ కు ఏఐని కూడా జోడిస్తామన్నారు. నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసే అవకాశమే లేకుండా వాట్సప్ గవర్నెన్స్ ఉండబోతోందని అన్నారు. తొలి విడతలో ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, దేవాదాయ, ఇంధన, మున్సిపల్ తదితర శాఖల్లో ఈ సేవలు మొదలవుతాయని అన్నారు. సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలికి వాట్సప్ సేవలతో అందించనున్నామని తెలిపారు. ప్రజల వినతులు, ఫిర్యాదులు ఇవ్వాలనుకుంటే వాట్సప్ నంబర్‌కు సమాచారం అందిస్తే వెంటనే ఒక లింక్ వస్తుందని, అందులో పేరు, ఫోన్ నంబర్, చిరునామా తదితరాలు నమోదు చేసి సమస్యను టైప్ చేయాలని సూచించారు. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుందని, దాని ఆధారంగా తమ వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది? ఎవరి వద్ద ఉంద అనేది పౌరులు తెలుసుకోవచ్చని అన్నారు. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయం, నో ఎర్నింగ్‌తో పాటు వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, విద్యుత్ బిల్లులు, ఆస్తి పన్నులు, ట్రేడ్ లైసెన్స్‌లు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు వంటివి ఈ సేవలో అందిస్తామని పేర్కొన్నారు

## కుష్టు వ్యాధిపై అవగాహన కలిగించిన డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి.

తనకల్లు : తనకల్లు మండలం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కోటూరు గ్రామమునందు డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల ఆరోగ్య విస్తరణ అధికారి ఓబులేష్ మాట్లాడుతూ ఈ కుష్టు వ్యాధి మైకో బాక్టీరియం లెప్రై అనేటువంటి బ్యాక్టీరియా వలన వస్తుందని ,ఈ క్రిములు తుమ్మడం వలన దగ్గడం వలన గాలి ద్వారా వ్యాప్తి చెందుతాయని ,ఈ వ్యాధి లక్షణాలు కనిపించుటకు 5 నుండి 7 సంవత్సరాలు పడుతుంది అని చెప్పడం జరిగింది .ఎల్ సి డి సి కార్యక్రమం లో భాగంగా ఈనెల 20వ తారీకు నుండి ఫిబ్రవరి 2వ తారీఖు వరకు లెప్రసీ కేసులను గుర్తించుటకు సర్వే నిర్వహిస్తూ వున్నారు.ఇందులో భాగంగా ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలందరికి కుష్టు వ్యాధిపై అవగాహన కలిగించి,ప్రతి ఒక్కరికి చర్మంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు ,నరములలో తిమ్మిర్లు ఉంటే కుష్టు వ్యాధి కావచ్చు అని , ఈ వ్యాధి బహుళ ఔషధ చికిత్స ద్వారా నయం అవుతుందని పీహెచ్ సి , యూపీహెచ్ సి లలో మందులు లభిస్తాయని తెలియచేస్తారు.ఈ కార్యక్రమము లో ఎమ్ ఎల్ హెచ్ పి నాగమల్లిక, హెల్త్ అసిస్టెంట్ జి . ముసల్ రెడ్డి, అంగన్వాడి,ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రంలో యూరియా అందుబాటులో ఉన్నది





లింగాల : లింగాల మండలంలోని వెలిదండ్ల రైతు సేవ కేంద్రం పరిధిలో 400 బస్తాలు యూరియా అందుబాటులో ఉన్నాయని వి.ఏ.ఏ హుస్సేన్ తెలిపారు. హుస్సేన్ మాట్లాడుతూ అరటి మొదలగు పంటలకు సాగు చేస్తున్న రైతులకు వెలిదండ్ల రైతు సేవ కేంద్రం పరిధిలో ఎక్కువ మోతాదులో యూరియా ఉన్నదని అన్ని గ్రామ రైతులు యూరియా సద్వినియోగం చేసుకోవాలని హుస్సేన్ రైతులకు తెలియజేశారు.

## పంచాయతీ కార్యాలయం సాక్షిగా పారిశుధ్య లోపం.....



గార్లదిన్నె : గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచవలసిన పంచాయతీ కార్యాలయమే అపరిశుభ్రతతో దుర్గంధం వెదజల్లుతూ పారిశుధ్య లోపానికి నిలువుటద్దం పడుతోంది. గ్రామంలోని పలు చికెన్ సెంటర్లలోని చికెన్ వ్యర్థాలను సైతం పంచాయతీ కార్యాలయం ఆవరణలోని వేస్తున్నా, దుర్వాసన వెదజల్లుతూ పరిశుభ్రంగా కనిపిస్తున్న విధి నిర్వహణలో భాగంగా ప్రతిరోజు పారిశుద్ధ కార్మికులు పంచాయతీ అధికారులు నిరంతరం అదే మార్గంలో తిరుగుతున్నప్పటికీ పట్టించుకోకపోవడం గమనార్హం. అంతేకాకుండా కొన్ని కొన్ని సార్లు చికెన్ సెంటర్లలో మరణించిన బ్రాయిలర్ కోళ్లను , వ్యర్థాలను కూడా పంచాయతీ కార్యాలయం పరిసరాల్లోనే వేయడం జరుగుతోంది. గ్రామంలోని సంజీవరెడ్డి సర్కిల్ నందు తరిమెలకు వెళ్లే ప్రధాన రహదారిలోనే నడిరోడ్డుపైనే జంతువుల వధ చేస్తూ మాంసం దుకాణాలను నిర్వహిస్తున్నా నియంత్రించవలసిన పంచాయతీ యంత్రాంగం నిద్రావస్తలో ఉన్నట్లు వ్యవహరిస్తోంది.కార్యాలయ భవనాన్ని తప్ప చుట్టుపక్కల ప్రాంతాన్ని డంపింగ్ యార్డ్ తరహాలో గ్రామస్తులు వినియోగించుకుంటున్న వాటిని శుభ్రపరచి నియంత్రించడం మాట వదిలేస్తే కనీసం పట్టించుకోవడం కూడా లేదని గ్రామ ప్రజలు ఆవేదన చెందుతున్నారు. గ్రామ పంచాయితీ యంత్రాంగం మాత్రం ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూ ఉండటం పంచాయతీ నిర్లక్ష్యానికి అద్దంపడుతోంది.

## గడచిన 24 గంటల్లో జిల్లా పోలీసుల ఎన్ఫోర్స్మెంట్ వర్క్ వివరాలు

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది నిన్నటి నుండీ ఈరోజు వరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

అనంతపురం : పెద్దపప్పూరు మండలం షేక్ పల్లి గ్రామంలో ఎస్సై నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు ఐదుగురు జూదరులను అరెస్టు చేసి రూ. 51,500/- నగదు, 5 బైకులు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 655 కేసులు నమోదు చేశారు. రూ. 1,25,220/- లు ఫైన్స్ వేశారు బహిరంగ ప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై 51 కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు వ్యాపార సముదాయ ప్రాంతాలలో సంచరిస్తున్న 113 మందిని చెక్ చేశారు జిల్లా ఎస్పీ ఆదేశాలతో రాత్రి వేళ జిల్లాలో కొనసాగుతోన్న గస్తీ.బ్యాంకులు, ఏటిఎం కేంద్రాల వద్ద మరియు దేవాలయాల పటిష్ట భద్రత చేపట్టిన పోలీసులు గంజాయి, తదితర మాదక ద్రవ్యాలు... అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు సమస్యాత్మక/ ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాల్లోని పోలీస్ పికెట్ల సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఆకస్మిక తనిఖీలు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, మాదక ద్రవ్యాల కట్టడి, సైబర్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ .జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన నాల్గవ పట్టణ పోలీసులు

-జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో...

సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజల్లో అవగాహన.

అనంతపురం : జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఆదేశాలతో... అనంతపురం కోవూరునగర్ లోని నారాయణ స్కూలులో నాల్గవ పట్టణ సి.ఐ కనుమూరి సాయినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. రోజూ రోజూ కూ సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. కుటుంబ సభ్యులకు, స్నేహితులకు సైబర్ నేరాల గురించి తెలియజేయాలన్నారు. చదువుకోని వారు, చదువుకున్నవాళ్ళు కూడా ఇద్దరూ సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోతున్నారన్నారు. కొరియర్ పేరుతో మోసాలు, చైల్డ్ ఫోర్నో గ్రఫీ, డిజిటల్ అరెస్టు, ఓటీపీ మోసాలు, లోన్ యాప్, హనీ ట్రాప్, లాటరీల పేరుతో మోసాలు, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మోసాలు , తక్కువ డబ్బులు పెట్టుబడి పెడితే అధికంగా డబ్బు ఇస్తామని, వీడియోకాల్స్ చేసి స్క్రీన్ రికార్డు చేసి బ్లాక్ మెయిలింగ్ , తదితర సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించారు. అంతేకాకుండా... రోడ్డు సేఫ్టీ, మత్తు పదార్థాలు-అనర్థాలపై చైతన్యం చేశారు. ప్రధానంగా మైనర్లు వాహనాలు డ్రైవ్ చేయరాదన్నారు. ఆ తల్లిదండ్రులు అప్రమత్తమై మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వరాదన్నారు. రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు.

# ఏపీలో వాట్సప్ గవర్నన్స్ ప్రపంచానికే రోల్ మోడల్ కానుంది.

-వాట్సప్ గవర్నెన్స్ లాంటి ఆలోచన యువగళం నుంచే పుట్టింది.

-సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు.

-ఈ సేవల ద్వారా ప్రజల కష్టాలు చాలా తీరుతాయి.

-వాట్సప్ గవర్నెన్స్ ని అంతా సద్వినియోగం చేసుకోవాలన్న దగ్గుపాటి.



అనంతపురం, : ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏపీలో పరిపాలన విధానం ప్రపంచానికే రోల్ మోడల్ గా మారుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన నేపథ్యంలో ఆయన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రజల వద్దకే పాలన తెచ్చామని గొప్పలు చెప్పుకున్న వైసిపి నాయకులు చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేకపోయారన్నారు. వినతలు, విజ్ఞప్తులు, కార్యాలయాల నుంచి ప్రదక్షణలు తప్ప ప్రజలకు పని అయింది లేదన్నారు. ఇలాంటి ఎన్నో అంశాలు మంత్రి నారా లోకేష్ కు యువగళం పాదయాత్ర ద్వారా తెలిశాయన్నారు. అందుకే అప్పట్లోనే ఇలాంటి గవర్నెన్స్ తీసుకురావాలని ఆలోచించారన్నారు. దేశంలోనే తొలిసారిగా ఇలాంటి వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చారన్నారు. ఈ విధానం ద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. తొలివిడతలో దేవాదాయ, విద్యుత్, ఆర్టీసీ , రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపాల్ శాఖలో అన్ని కలిపి 161సేవలు అందించనున్నట్టు తెలిపారు. దీని ద్వారా వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. రెండో విడతలో వాట్సాప్?లో 360 సేవలను అందుబాటులో తేనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు గతంలోగా ఏదైనా సర్టిఫికెట్ కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పొందవచ్చన్నారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని వాట్సాప్ గవర్నెన్స్ తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవల్ని 9552300009,వాట్సాప్ నెంబర్ ద్వారా ప్రజలు పొందవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# హంద్రీనీవా కాలువ పనులు పరిశీలించిన మంత్రి సవితమ్మ.

-నియోజకవర్గంలో ని అన్ని చెరువులకు సాగునీరందేలా చర్యలు.

-కాలువల మరమ్మతులు వెంటనే పూర్తి చేయండి అధికారులకు ఆదేశించిన మంత్రి సవిత .



పెనుగొండ : కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నుంచి పెనుకొండ నియోజకవర్గంలో రైతన్నలకు ఏ కష్టం వచ్చినా వారికి చేదోడువాదోడుగా నిలుస్తూ వారికి అన్నివిధాలా అండగా నిలుస్తున్న మంత్రి సవితమ్మ. రొద్దం మండలం బొక్సంపల్లి సబ్ స్టేషన్ వద్ద ఉన్న హెచ్ న్ ఎస్ఎస్ మడకశిర బ్రాంచ్ కెనాల్ ప్రధాన కాల్వను ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన మంత్రి సవిత గారు కాలువ పూర్తిగా పూడికలతో నిండిపోయింది. కాలువ పనులు పూర్తీ అయ్యితే పెనుకొండ నియోజకవర్గంలోని చెరువులతోపాటు హిందూపురం ,మడకశిర నియోజకవర్గంలో ని చెరువుల కూడా నీరు వెళుతుందని వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత గారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను గాలికి వదిలేసారని,రైతుల పక్షపాతి ప్రభుత్వం ఎన్డీఏ, ప్రభుత్వమని ,రైతులకు సాగునీ రు,అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని గొల్లపల్లి రిజర్వాయర్ రాకతో వేలాది ఎకరాలకు సాగునీరు అందించగలుగుతున్నామని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన కాలువలతో పాటు పిల్లకాలువల్లోని పూడికలు తొలగించి రైతుల కళ్లల్లో ఆనందం నింపామన్నారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.



అన్నదాతకే మొదటి ప్రాధాన్యం అని చెప్పిన వైసీపీ ప్రభుత్వం అన్నదాత వెన్ను విరిచిందన్నారు. గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది తప్ప అదంతా చేతల్లో కనిపించడం లేదని విమర్శించారు .నిజంగా రైతుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో చెప్పడానికి కాలువల్లో పూడికతీతే పనులు చేయకపోవడమే నిదర్శనమన్నారు. రైతుల కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబునాయుడు రైతులకు ఎప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించాలి.

-మొదటి, రెండవ ర్యాంకులు వచ్చిన వారికి ఫ్లైట్ జర్నీ సౌకర్యం కల్పిస్తాం..

సీఎం చంద్రబాబు దగ్గరికి తీసుకెళతాం.

-రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ

వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.

-ఉరవకొండలోని జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలలో

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్.



అనంతపురం, : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా బాగా చదవాలని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆకాంక్షించారు. గురువారం మధ్యాహ్నం ఉరవకొండ పట్టణంలోని పాతపేటలో ఉన్న జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. భోజనం ఎలా ఉంది, కోడిగుడ్లు అందిస్తున్నారా అంటూ విద్యార్థులను మంత్రి అడిగి తెలుసుకోగా, భోజనం బాగుందని విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ (సెంట్రల్) ఉన్నత పాఠశాల విద్యార్థులు వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మొదటి, రెండవ ర్యాంకులు సాధించాలని, ర్యాంకులు సాధించిన వారికి ఫ్లైట్ జర్నీ సౌకర్యం కల్పిస్తామని, సీఎం చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకెళ్లి అభినందిస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రితో విద్యార్థులు కరాచలనం చేసేందుకు పోటీపడ్డారు. ఇందులోభాగంగా వంట మనుషులతో మాట్లాడి భోజనం నాణ్యతగా ఉండాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో క్యాన్సర్ బాధితకు ముఖ్యమంత్రి సహాయ నిధి.

అనంతపురం : బుక్కరాయసముద్రం మండలంలో చెన్నంపల్లి గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబానికి చెందిన జి వెంకట్ లక్ష్మి గత కొంతకాలంగా క్యాన్సర్ తో బాధపడుతూ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ అనంతపురంలో వారు కలిసి వారి పరిస్థితి తెలియజేయడం జరిగింది. సత్య కుమార్ వారి పరిస్థితి చూసి వారు కలిసిన రోజే మంత్రిగారు ముఖ్యమంత్రి ఆఫీస్ కి పంపించి వెంటనే వారికి హైదరాబాదులో ఉన్న బసవతార హాస్పిటల్ లో చికిత్స పొందేలా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 7 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది. ఈరోజు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సమాచారం రాగానే భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు సంధిరెడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కొనకొండ్లా రాజేష్ వారి ఇంటికెళ్లి ఆ యొక్క లెటర్ అందజేసి భవిష్యత్తులో సత్య కుమార్ యాదవ్ గారి నుంచి మీకు అన్ని సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి వారి కుటుంబం మంత్రి సత్య కుమార్ యాదవ్ గారికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గువ్వల శ్రీకాంత్ రెడ్డి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , గంగ రాజేష్, బిజెపి మండల అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, దామోదర్, కొండ వెంకటరెడ్డి, దినేష్, రామన్న నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

# హంద్రీనీవా కాలవ సమగ్ర పరిశీలన.

-హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు శరవేగంగా

చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.

-రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ

వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.

-వజ్రకరూరు మండలం చిన్నహొతూరు వద్దనున్న

డిస్ట్రిబ్యూటరీ కాలువను, ఛాయాపురం వద్దనున్న ప్రధాన

కాలువను, రాగులపాడు వద్దనున్న పంప్ హౌస్ ని,

ఉరవకొండ – అనంతపురం రోడ్ లో ఉన్న హంద్రీనీవా

కాలవను పరిశీలించిన మంత్రి పయ్యావుల కేశవ్.

అనంతపురం, : రాయలసీమకు వరప్రసాదంగా మారిన హంద్రీనీవా కాలువ వెడల్పు పనులు శరవేగంగా చేసేందుకు తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వజ్రకరూరు, ఉరవకొండ మండలాల్లో ఉన్న హంద్రీనీవా కాలవను మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ సమగ్ర పరిశీలన చేశారు. గురువారం ముందుగా వజ్రకరూరు మండలం చిన్నహొతూరు గ్రామం వద్దనున్న హంద్రీనీవా డిస్ట్రిబ్యూటరీ కాలువను, తదనంతరం ఛాయాపురం గ్రామం వద్దనున్న హంద్రీనీవా ప్రధాన కాలువను, రాగులపాడు వద్దనున్న పంప్ హౌస్ ని, ఉరవకొండ – అనంతపురం రోడ్లో ఉన్న హంద్రీనీవా కాలవను మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఒకవైపు పోలవరం ప్రాజెక్టును శరవేగంగా పరుగులు పెట్టిస్తున్నారని, మరోవైపు పోలవరంను రాయలసీమకు అనుసంధానం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారని, ఇప్పటికే గత ఐదేళ్లపాటు



హంద్రీనీవా కాలవను నిర్లక్ష్యం చేశారని, ఒక్క గంప మన్ను కూడా తీయని పరిస్థితుల్లో కాలువ పరిస్థితి అధ్వానంగా కనపడుతోందన్నారు. రైతులే స్వయంగా దారులు వేసుకుని కాలవను క్లియర్ చేసుకునే పరిస్థితి ఉందని, ఇలాంటి నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుని, తాము వచ్చిన ఐదు నెలల్లోనే ఒకవైపు ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నా, ఆర్థిక విధ్వంసం జరిగిన రాష్ట్రంలో మా బాధ్యతను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హంద్రీనీవా కాలవని వెడల్పు చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. కాలవ జంగిల్ క్లియరెన్స్ మొత్తం చేయడం జరుగుతోందని, జంగిల్ క్లియరెన్స్ చేసిన తర్వాత కాలవ వాస్తవ పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి అనేది అంచనాకు రావడం జరుగుతుందన్నారు. ఇవాళ కాలువ రూపురేఖలు కోల్పోయిన పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికి ఏజెన్సీని ఫైనల్ చేసి, పనులు మంజూరు చేసి టెండర్లు పిలిచి పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందన్నారు. జంగిల్ క్లియరెన్స్ చేసుకుని సర్వే చేసి ఒక్క సీజన్లోనే ఎలా పనులు పూర్తి చేయాలనేది ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. అధికారులంతా రెండు సీజన్లు సమయం పడుతుందని తెలిపినా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క సీజన్లోనే పనులు చేపట్టేందుకు సిద్ధం కావాలని చెబుతున్నారన్నారు. దానికోసం రాత్రింబవళ్లు అధికార యంత్రాంగం, కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు పనిచేస్తామని, శరవేగంగా హంద్రీనీవా కాలువ వెడల్పు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండింటిని సమతుల్యత చేసుకుంటూ ఎంత కష్టంగా ఉన్నా సరే పథకాలన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ అని అన్నారు. రాయలసీమ అభివృద్ధి ప్రధాయినిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను అత్యంత ప్రాధాన్యత తీసుకుని పనులు ప్రారంభిస్తున్నామన్నారు. జంగిల్ క్లియరెన్స్ చేసుకుని సర్వే చేసి ఒక్క సీజన్లోనే పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు హెచ్ఎన్ఎస్ఎస్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వరప్రసాద్, సీఈ నాగరాజు, గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్పి శ్రీనివాస్, హెచ్ఎన్ఎస్ఎస్ ఈఈ శ్రీనివాసనాయక్, జెఈ నాయక్, డిఎస్పీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అనంత జిల్లా అభివృద్ధికి సహకరిస్తాం:

## -జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ.

అనంతపురము, : ఉమ్మడి అనంత జిల్లాల అభివృద్ధికి సహకరిస్తాం:జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన జడ్పి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత, హిందూపురం ఎంపీ, బీకే. పార్థసారథి,ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్సీ మంగమ్మ, మడకశిర ఎమ్మెల్యే యంయస్.రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ శాఖల జిల్లా అధికారులు,జెడ్పీ సీఈఓఆర్.రామచంద్రారెడ్డి, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ,ఉమ్మడి అనంత జిల్లాల అభివృద్ధికి సహకరిస్తామన్నారు. తను తాను ఎలాంటి పక్షపాతం లేకుండా 63 మండలాల అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి నిధులు మంజూరు చేశామని చెప్పారు. అగలి మండల జడ్పిటిసి 15 రోజుల క్రితమే నివేదికలిచ్చారని వాటిని పరిశీలించి 30 లక్షలరూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ మండలం పై తనకు ఎలాంటి పక్షపాతం లేదని,ఆమండలానికి మరిన్ని నిధులను కూడా నివేదికలను పరిశీలించి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత మాట్లాడుతూ, సూపర్ సిక్స్ అమలు చేసే బాధ్యత తమకూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3000 నుంచి 4 వేలకు పెన్షన్లను పెంచారని,అలాగే దివ్యాంగులు తదితరులు కూడా పింఛన్లను పెంచారని, క్రమం తప్పకుండా ప్రతి నెల ఒకటవ తేదీనపెన్షన్ అందిస్తున్నామని, ఆ రోజున ప్రభుత్వ సెలవు ఉంటే ఆ తేదీకి ముందు రోజే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. అలాగే దీపం-2 పథకాన్ని కూడా అమలు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన అప్పులను కూడా తీరుస్తూ తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోందన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అమరావతి, పోలవరం పనులను గాడిన కూడా పెడుతున్నామన్నారు. గతంలో వైసిపి పాలనలో సర్పంచ్ లకు నిధులను కూడా ఇవ్వకుండా ఆ నిధులను దారి మళ్ళించారన్నారు. దాన్ని తిరిగి తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే సర్పంచులకు నిధులు మంజూరు చేశామన్నారు. కనుక అందరి సభ్యులు అభివృద్ధికి సహకరించాలని అవసరమైతే మరిన్ని నిధులను కూడా తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే సభ్యులు ఆరోపిస్తున్నట్టుగా తాము ఎలాంటి అభివృద్ధి పనులను ఆపడం లేదన్నారు. ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను పరిష్కరించేలా జిల్లాప్రజా పరిషత్ సమావేశాల్లో చర్చించాలన్నారు. ఇక్కడ పార్టీలకతీతంగా ప్రజాసమస్యలు ప్రస్తావించాలన్నారు .ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ఏ విధంగా చేపట్టాలో నిర్మాణాత్మక సూచనలను సభ్యులు ఇవ్వాలన్నారు. సభ్యుల హక్కులు, విధులు సజావుగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందు ఉంటుందన్నారు. 2019 -24 సంవత్సర మధ్యకాలంలో గత ప్రభుత్వం పంచాయతీలకు ఎన్ని నిధులు ఇచ్చాయో అధికారులు వద్ద సమాచారం ఉంటే తెలియచెప్పాలన్నారు. తమ ప్రభుత్వం కంది రైతులకు క్వింటాకు రూ.7550/- చొప్పున మద్దతు ధరను ఇస్తోందని,అది మార్కెట్ ధర కన్నా అదనంగా రూ.1000/- ఇస్తోందని,దీనిపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో 70 వేల మెట్రిక్ టన్నుల కంది దిగుబడి వస్తోందని, ప్రస్తుతం ఏడు వేల మెట్రిక్ టన్నులు మాత్రమే రైతులు వద్ద బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. అలాగే కందిపప్పు లో తేమశాతం 12 శాతం తప్పనిసరిగా ఉండాలన్న నిబంధనను వీలైతే 14 శాతానికి పెంచేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. హిందూపురం ఎంపీ బీకే.పార్థసారథి మాట్లాడుతూ, జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలను అధికారులు నోట్ చేసుకోవాలని ,అలాగే వాటిపై తదుపరి సమావేశంలో సమాధానాలు చెప్పాలన్నారు. తమ ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగా సూపర్ సిక్స్ హామీలను తప్పకుండా నెరవేస్తామని తెలిపారు. తమ నాయకుడు దారి తప్పిన వ్యవస్థ లన్నింటిని గాడిని పెడుతున్నారన్నారు. నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ రహదారులను సైతం తమ ప్రభుత్వం బాగు చేస్తోందన్నారు. వేసవికాలంలో రానున్న నీటి ఎద్దడి నివారించేందుకు జిల్లాలో ఉన్న వాటర్ ప్లాంట్ అన్నింటిని మరమ్మతులు చేయించాలన్నారు. అందుకు సంబంధించి నిధులను ఆయా గ్రామపంచాయతీ, మండల, జడ్పీ నిధుల నుండి చేపట్టాలన్నారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద నిధులను తెస్తున్నామని వాటిని వెచ్చించేందుకు గల నియమ నిబంధనలను అధికారులు తెలియచెప్పాలన్నారు. సోమందేపల్లి మండలం చల్లపల్లి చెరువు కింద 700 ఎకరాల్లో రైతులు వరి వేశారని, గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని అందించాల్సి ఉంటుందన్నారు. అందుకు సంబంధించి కాలువ మరమ్మతులు కూడా చేపట్టి పంటలను కాపాడాలన్నారు. 2014 -19 సంవత్సర మధ్యకాలంలో ఎన్ ఆర్ఈజిఎస్ కింద పనులు చేపట్టిన వారికి ఇంతవరకు నిధులు అందజేయలేదని, అవి పెండింగ్లో ఉన్నాయని వాటిని చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, కొన్ని ప్రైవేట్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ కింద గత ముఖ్యమంత్రి ఫోటోలనే ఉంచారని, వాటిని వెంటనే తొలగించాలన్నారు. కందుల కొనుగోలు కేంద్రాలను ఎన్ని ఏర్పాటు చేశారో అధికారులు తెలియచెప్పాలన్నారు. మడకశిర ఎమ్మెల్యే యం.యస్.రాజు మాట్లాడుతూ, సవేరా ఆసుపత్రి నందు సీఎం రిలీఫ్ ఫండ్ కింద బిల్లులు ఇవ్వమన్నారని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తమ నియోజకవర్గంలో 108 అంబులెన్స్ పనిచేయటం లేదని వాటిని మరమ్మతులు చేయించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. తమ ప్రభుత్వం గత ఆరు నెలలుగా అభివృద్ధి పనులను చేపడుతూ వస్తోందన్నారు. గత ప్రభుత్వం లాగా హామీలు ఇచ్చి పని చేయకుండా ఉండలేదన్నారు. నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ ద్వారా 161 ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తెస్తోందని, ఇందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సభ ద్వారా ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టాలన్నారు . ఆ తీర్మానాన్ని అనంతపురం ఎమ్మెల్యే బలపరచగా, హిందూపురం ఎంపీ,ప్రభుత్వ విప్, మంత్రి మద్దతు పలికారు. ఆ తీర్మానాన్ని సభలో ఆమోదించడం జరిగిందని జిల్లా పరిషత్ చైర్మన్ సభకు తెలియజేశారు. బెలుగుప్ప ఎంపీపీ మాట్లాడుతూ, తమ ఆసుపత్రికి డాక్టర్ రావడంలేదని ఆ ఆసుపత్రిలో డాక్టర్ ను అందుబాటులో ఉంచాలన్నారు. అనంతపురం జడ్పిటిసి మాట్లాడుతూ, 108 అంబులెన్స్ లలో వెంటిలేటర్ సౌకర్యం లేదని అది వెంటనే కల్పించాలన్నారు. నార్పల జడ్పిటిసి మాట్లాడుతూ,అనంత గ ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ లో దంత చికిత్సలు అందించాలని కోరారు. హిందూపురం జడ్పిటిసిమాట్లాడుతూ, హిందూపురం ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ ఉన్నప్పటికీ డెలివరీలు చేపట్టకుండా అనంతపురం ఆస్పత్రికి రెఫెరల్ చేస్తున్నారన్నారు. వజ్రకరూర్ ఎంపీపీ మాట్లాడుతూ,తమ మండలంలోని ఆసుపత్రి నిర్మించామని, బిటిపి తండాలో గిరిజనులు వైద్య పరంగా అనేక ఇబ్బందులు గురవుతున్నారని, ఒక డాక్టర్ ,ఇద్దరు నర్సులను తమ ఆసుపత్రికి కేటాయించాలని కోరారు. బ్రహ్మసముద్రం జడ్పిటిసి మాట్లాడుతూ, నీరు-చెట్టు కింద చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించలేదని ,వాటిని వెంటనే చెల్లించాలని కోరారు. అలాగే గుమ్మగట్ట ,కళ్యాణదుర్గం, ధర్మవరం లలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు లేదని వారిని కూడా ఏర్పాటు చేయాలని కోరారు. కదిరి జడ్పిటిసి మాట్లాడుతూ, మండలంలో పనులు చేపడుతుంటే కార్యకర్తలు ఆపేసారని తెలిపారు. అగిలి జడ్పిటిసి మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాలుగా తమ మండలానికి ఎలాంటి నిధులను మంజూరు చేయలేదని తెలిపారు. చిలమత్తూరు మండల జడ్పిటిసి మాట్లాడుతూ మా మండలంలో రెగ్యులర్ అధికారులు లేరని, ఇన్చార్జిలు కొనసాగుతున్నారని,అక్కడ రెగ్యులర్ అధికారులను నియమించాలని కోరారు. అలాగే కంది పంట పండించి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందివ్వాలన్నారు. మరొక జడ్పిటిసి మాట్లాడుతూ, జిల్లా కేంద్ర కార్యాలయంలో పనుల నిమిత్తం ఇతర మండలాల నుంచి వచ్చే జిల్లా పరిషత్ సభ్యులకు జిల్లా పరిషత్ అతిథి గృహం అందుబాటులో లేవని, వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టి సభ్యులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ కలుగజేసుకుంటూ జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. విడపనకల్లు జడ్పిటిసి మాట్లాడుతూ,

# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి .

## -డి,ఆర్. ఓ .విజయ సారధి.

పుట్టపర్తి, : జిల్లాలో జరగనున్న ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖ లకు ప్రత్యేక లేఖల ద్వారా వారి విధులను నిర్వర్తించే విధంగా స్పష్టంగా కోరాలని డి ఐ ఈ ఓ కు జిల్లా రెవెన్యూ అధికారి విజయసారథి ఆదేశించారు. మార్చి 1నుండి మార్చి 20 వరకు జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ మొదటి మరియు రెండవ సంవత్సరపు పబ్లిక్ థియరీ పరీక్షలు విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగనున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 12 శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ లో భాగంగా సమన్వయంతో పనిచేయాలని పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందస్తు ప్రణాళిక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరీక్ష కేంద్రాల లో లైట్లు, టాలెట్స్, డెస్క్ లు తదితర ఫర్నిచర్ ఏర్పాట్లు ఇప్పటివరకు పూర్తి అయిన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ పనుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న వాటి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరిస్తుందని డిఆర్ఓ తెలిపారు. మొదటి విడతలో ఫిబ్రవరి 1న ఒకరోజు జరిగే నైతిక విలువలు పరీక్షకు మొదటి సంవత్సరం విద్యార్థులు 13 13 2 మంది 115 కేంద్రాల్లో హాజరుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం " 10గం"ల నుంచి మధ్యాహ్నం1వరకు జరుగుతుందని,అలాగే ఫిబ్రవరి 3న పర్యావరణ విద్యా పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులు 13 115 మంది ఇవే కేంద్రాల్లో పరీక్ష వ్రాయనున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1 వరకు జరుగుతుందని తెలిపారు.



### రెండవ విడత లో

ఫిబ్రవరి 05 నుండి 20 వరకు 20 కేంద్రాలలో మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం వొకేషనల్ విద్యార్థులు 26 80 మంది హాజరవుతున్నట్లు డిఆర్ఓ తెలిపారు. ఫిబ్రవరి 10 నుండి ఫిబ్రవరి 20 వరకు జనరల్ ప్రాక్టికల్ కు రెండవ సంవత్సరం విద్యార్థులు మాత్రమే దాదాపుగా 57 49 మంది 47 కేంద్రాల్లో హాజరవుతున్నట్లు తెలిపారు. జనరల్ మరియు వొకేషనల్ ప్రాక్టికల్స్ రెండూ పూటలా ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12వరకు మరియు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు జరుగనున్నట్లు తెలిపారు. అలాగే వృత్తి విద్య( ఒకేషనల్ కోర్స్) ట్రేడ్ పరీక్షకు 9 91 మంది విద్యార్థులు 28 కేంద్రాల్లో పరీక్షలు రాస్తున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు. ఈ పరీక్ష ఒకరోజు ఉదయం10 నుండి మధ్యాహ్నం 12 వరకు జరుగును. ముఖ్యంగా ప్రశ్న పత్రాలను ఆయా పోలీస్ స్టేషన్లలో భద్రపరచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో మొబైల్, వాచ్, ఎలక్ట్రానిక్ తదితర వస్తువులను అను మతించకూడదని డిఆర్ఓ ఆదేశించారు. జిల్లా పోలీసు శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కార్మిక శాఖ అధికారులు పరీక్ష కేంద్రాల సమీపంలో 200 మీటర్ల దూరంలో ఉన్న ఫోటో జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసి వేయించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద అత్యవసర మందులతో పాటు వైద్య సిబ్బంది విధులు నిర్వర్తించాలని అలాగే పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స శిబిరం ఏర్పాటు చేయాలని మెడికల్ కిట్స్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్షలు వ్రాసే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, పోలీసు బందోబస్తు, ఫ్లయింగ్ స్క్వాడ్ విధివిధానాలు, ప్రశ్న పత్రాలు మరియు జవాబు పత్రాలు తరలింపులు తదితర అంశాలపై ఆయా శాఖ అధికారులు దృష్టిని సారించాలన్నారు. నిర్దేశించిన సమయానికి విద్యార్థులు కచ్చితంగా పరీక్ష కేంద్రాలకు హాజరు కావాల్సి ఉంటుందని, గైర్హాజరైన విద్యార్థులను "నాట్ క్వాలిఫైడ్ " గా పరిగణించ బడతారన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం ఏవైనా సమస్యలు లోటుపాట్లు ఉంటే పరీక్షలకు ముందే వాటిని గుర్తించి పరిష్కరించుకోవాలని డిఆర్ఓ సూచించారు. మునిసిపల్, పంచాయతీ పరిధిలో ఉన్న పరీక్ష కేంద్రాల వద్ద ఆయా శాఖల అధికారులు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, ఏపీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రానికి హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయానికి చేరుకునేలా ప్రణాళిక బద్ధంగా ఆయా రూట్లలో బస్సులు ఏర్పాటు చేయాలని, పోస్టల్ శాఖ యధావిధిగా జరిగే ప్రక్రియను ఇంటర్ పరీక్షల నిర్వహణ ను ప్రభుత్వ నియమ నిబంధన మేరకు బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పరీక్షల నిర్వహణ స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవ ప్రసాద్ ఆర్టీసీ డిఎం వినాయకుల ఆర్టీసీ డి.ఎం.ఇనాయతుల్లా, మున్సిపల్ కమిషనర్ ప్రహల్లాద, డి ఈ సి సభ్యులు సురేష్ బాబు రామరాజు శ్రీనివాసులు, పోస్టుమాస్టర్ జయపరెడ్డి, విద్యు త్ శాఖ డి ఈ ఈ రమణారెడ్డి, విద్యాశాఖ లాజర్, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల జీవనోపాధి అవకాశాలను మెరుగుపర్చి నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకశాలకు చర్యలు.

### –చైర్మన్ వి. మల్లికార్జున రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్

అనంతపురం : మిషన్ డైరెక్టర్ మెప్మా, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు అనంతపురము నగరపాలక సంస్థ, పరిధిలో నిర్వహించిన పట్టణ జీవనోపాదుల అభివృద్ధి సమావేశములో భాగముగా పేద ప్రజల జీవనోపాధి అవకాశాలను మెరుగుపర్చి నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చైర్మన్ శ్రీ వి. మల్లికార్జున రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనరు తెలియజేసారు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, దీనదయాళ్ యోజన జాతీయ పట్టణ జీవనోపాదుల సంస్థ మార్గదర్శకాల ప్రకారము ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. సామర్థ్యము, నైపుణ్యం ఆధారముగా పేద కుటుంబాల తలసరి ఆదాయము పెంచడమే లక్ష్యముగా పనిచేయాలన్నారు. రానున్న అయిదేళ్లకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఎం.ఎస్.ఎంఈ తో భాగస్వామ్యము కావాలన్నారు. ప్రతి మునిసిపల్ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, యువత, మహిళా సంఘాలు అందరు సహకరించాలని తెలియజేసారు, ఈ ప్రాజెక్ట్ ద్వారా పట్టణ పేదరికాన్ని తగ్గించేందుకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుంది అని ఇది నగరాల్లో స్థిరమైన అభివృద్ధికి మార్గం వేస్తుందని మరియు మెరుగైన జీవనోపాధిని అందించేందుకు దోహదపడుతుంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమమునకు శ్రీమతి జె. విశ్వజ్యోతి, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, షాబుద్దీన్, ఎన్ ఐ –ఎం ఎస్ ఎం ఈ కోఆర్డినేటర్ , శ్రీ వాసుదేవ రెడ్డి టెక్నికల్ ఎక్స్ పార్ట్, సిటీ లైవ్లిహుడ్ టాస్క్ ఫోర్సు టీమ్ సభ్యులు శ్రీ.జి.నారాయణ కె.యస్.ఆర్ స్కూల్ హెడ్ మాస్టర్, మంజులమ్మ టి.పి.యస్ , శ్రీ.విజయసాయి సాయి ట్రస్ట్ ప్రెసిడెంట్ , అబ్దుల్ రసూల్ అడ్వకేట్ , శ్రీ ఖాయూమ్, టి పి ఆర్ ఓ ఐసీ, ఎ.శ్రీనివాసులు సిటి మిషన్ మేనేజర్ ఐసీ, లక్ష్మీదేవి, శ్రీమతి రషీద పట్టణ సమాఖ్య ప్రెసిడెంట్స్, మరియు మెప్మా సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం.



పుట్టపర్తి, : బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల చేసుకోండి, జిల్లాకు బీసీ, బ్రాహ్మణ, ఈబీసీ,కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపు కార్పొరేషన్ల కిందరూ.42.86కోట్లతో 2004 యూనిట్ల ఈ ఆర్థిక సంవత్సరానికి మంజూరయ్యాయని బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కార్పొరేషన్కు 1472 బ్రాహ్మణ కార్పొ రేషన్లకు 11, ఈబీసీ కార్పొరేషన్ 86, కమ్మ కార్పొరేషన్కు46 క్షత్రియ కార్పొ రేషన్లకు 13, రెడ్డి కార్పొరేషన్కు 24, వైశ్య కార్పొరేషన్కు 17, కాపు కార్పొరేషన్కు 345యూనిట్లు మంజూరయ్యాయి వివరించారు. ఇందుకు జిల్లాలో స్థిర నివాసం కలిగిన బీసీలు ఏబిసిడిఈకేటగిరీలు, ఈబిసి, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాలవారు ఫిబ్రవరి 7వ తారీకు లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగి, కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, వయస్సు ధృకరణ పత్రం, ఆధార కార్డు, బ్యాంకు ఖాతాలతో ఏపీఓబిఎంఎంఎస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కోసం మండల, మున్సిపాలిటీ కార్యాలయాల్లో సంప్రదించాలని పై ప్రకటనలో తెలిపారు.

## జాతి పిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి నివాళులు



అనంతపురం: మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా యాంటీ లెప్రసి డే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని టి హెచ్ వార్డ్ లో జిల్లా కుష్ఠ వ్యాధి విభాగం అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ మరియు ఆర్ యం ఓ ,డా హేమలత పాల్గొని జాతి పిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి నివాళులు అర్పించారు . అనంతరం కుష్ఠ వ్యాధి వల్ల అంగవైకల్యం కలిగిన వారికీ యం సి ఆర్ చెప్పులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుష్ఠ వ్యాధి విభాగం అధికారి డా అనుపమ జేమ్స్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 13 వ తేదీ వరకు 15 రోజులు పాటు ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని సచివాలయ ఏ యన్ యమ్ లు ఇతర సిబ్బంది తో కలిసి కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు ఏఎన్ఎంలు ఆశాలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి వర్కర్లు మేల్ వాలంటీర్లు ప్రతిజ్ఞ చేసి ప్రజలకు అవగాహన కల్పించాలి అని తెలియజేశారు కాబట్టి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకుని ఆరోగ్య సిబ్బందికి సహకరించవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా శివారెడ్డి , పి యం ఓ నాగన్న ,హెచ్ ఈ ఓ. సత్యనారాయణ ,డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్ ,డి పి యం .లు తిప్పేస్వామి ,నీలకంఠ , ఓబులు , రామచంద్ర , రాముడు మొదలగువారు పాల్గొన్నారు ,



## ముఖ్యమంత్రి చంద్రబాబు కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల : రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులు గురించి తెలియజేశారు. ముఖ్యంగా రైతులకు సాగునీటి ని అందించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు. కృతజ్ఞతలు తెలిపారు. శింగనమల నియోజకవర్గ పరిధిలో ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరిస్తూ,అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరాగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు బాగా కృషి చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఉరవకొండ మార్కెట్ యార్డ్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.





అనంతపురం, : ఉరవకొండ పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో గురువారం కందుల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ వారితో కందుల కొనుగోలు ప్రక్రియ గురించి జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఎకరాకు కందుల దిగుబడి ఎంత వస్తోంది, తేమశాతం గురించి, ఎంత ధర ఇస్తున్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ తో మాట్లాడుతూ కొనుగోలు ప్రక్రియ ఎలా జరుగుతోందంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్ ఫెడ్ మేనేజర్ పెన్నేశ్వరి, ససంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మ పర్యటన వరాలు

పెనుగొండ : సాయంత్రం 03:00 గంటలకు పెనుకొండలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతన రెండు ఆర్టీసీ బస్సులను మంత్రి సవితమ్మ ప్రారంభించనున్నారు కావున నియోజకవర్గం కుటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనవలసిందిగా తెలియజేస్తున్నాము.

# అనంతపురం జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు జిజిహెచ్,ద్వారా అందించాలి.

–జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.

–సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి చేస్తాం.


–పార్లమెంటు సభ్యులు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ..

–ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా సర్వజనాస్పత్రిలో ప్రభుత్వ సేవలు..

–అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్.



అనంతపురం,: అనంతపురం జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా జి జి హెచ్ పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. గురువారం స్థానిక అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ సమావేశం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిజిహెచ్ నందు ప్రతి విభాగంలో సూపర్ స్పెషాలిటీ డాక్టర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వాటికి సంబంధించిన నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖలో ఉన్నటువంటి ప్రతి విభాగంలోని ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వాటిని భర్తీ చేయుటకు కావలసిన నివేదికలను తయారు చేయాలని అన్నారు. అదేవిధంగా అనంతపురం జిల్లాలో మెడికల్ కాలేజీలో మెడికల్ సీట్ వచ్చినవారు ఎంపిక చేసుకొని మెడికల్, పీజీ సీట్లకు తీసుకోవడం జరుగుతున్నదని, అలాగే పని చేయడానికి కూడా మంచి జిల్లా అనంతపురం జిజిహెచ్ ని అన్నారు. విజయవాడ గుంటూరు విశాఖపట్నం తదితర ఆసుపత్రులలో ప్రతిరోజు ఏదో ఒక సమస్యతో వార్తల్లో నిలుస్తుంటాయని , కానీ మన అనంతపురం నందు జిజిహెచ్ లో అలాంటి పరిస్థితులు లేవని ప్రశాంత వాతావరణంలో వారి వారి పనులను వారు పూర్తిస్థాయిలో చేసుకుని వెళ్లడం జరుగుతుంటుందని అన్నారు. ప్రజా సేవలు ఎంతో ముఖ్యమైన స్థానం జిజిహెచ్ కు ఉన్నదని , గౌరవ ఆరోగ్య శాఖ మంత్రివర్యులు ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి ఉన్నరని, కావున మనం ఇంకా చొరవ తీసుకొని పనిచేయాలని , ప్రతి ఒక్కరూ మంచి వైద్య సేవ అందించే ఉద్దేశంతో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో జిల్లా కలెక్టర్ చైర్మన్ గాను, గౌరవ శాసనసభ్యులు కో చైర్మన్ గాను,పార్లమెంటు సభ్యులు మెంబర్ గాను, వివిధ రంగాలలో సేవలు అందించిన వారు సభ్యులుగా ఉంటానని వీరందరి సలహాలు సూచనలతో పాటు వైద్య శాఖలోని వివిధ విభాగాలలోని శాఖధిపతులతో సమన్వయం చేసుకొని చర్చించి జిజిహెచ్ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ అభివృద్ధిలో నిధుల కొరతతో సంబంధం లేకుండా గౌరవ పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు ద్వారా ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి మీకు సహాయ సహకారాలు అందిస్తామని వాటి ద్వారా అభివృద్ధి చేసే విధంగా చూడాలని, అభివృద్ధిలో భాగంగా వివిధ రకాల సమస్యలు, అడ్డంకులు వచ్చిన వాటిని అధికమించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా వారికి కావలసిన మౌలిక సదుపాయాలను అన్నింటిని ఏర్పాటు చేసుకునే విధంగా తయారుచేసి ముందుకు సాగాలని అన్నారు. ఇక్కడున్నటువంటి అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ మనం ఈ ప్రాంతంలో ఈ జిల్లాలో కొన్ని రోజులు ఉండి మరొక ప్రాంతానికి లేక వివిధ హోదాలలో, వివిధ పదవుల లో వెళ్లడం జరుగుతుందని, మనం ఇక్కడ ఉన్నప్పుడు మనం ఏం చేస్తామని, ఎలాంటి మార్పులు తీసుకురావాలి, ఎలాంటి పరికరాలు తేవాలి అని ఒక నిర్ణయానికి వచ్చి వివిధ మార్పులను చేపట్టాలని తద్వారా ప్రజలకు వివిధ రకాల సేవలు అందుబాటులు తెచ్చే విధంగా ప్రయత్నం చేయాలని, మంచి నాయకత్వ లక్షణాలతో అందర్నీ సమన్వయం చేసుకొని లక్ష్యాలు చేరుకునే దిశగా అడుగులు వేయాలని అన్నారు. మీరే అన్ని విభాగాలకు వెళ్లి పరిశీలించుట కష్టమవుతుందని వివిధ విభాగాలలో ఉన్నటువంటి హెచ్ ఓ డి ల గౌరవించి వారి సలహాలు, సూచనలు తెలుసుకుని వాటిని కార్యాచరణలో పెట్టే విధంగా చూడాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్, జి జి హెచ్ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటివ్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో రోగుల అత్యవసర చికిత్సను అందించడానికి క్యాజువాలిటీ వార్డు 18 పడకల సామర్థ్యంతో నిర్వహించబడుతోంది, ప్రస్తుత క్యాజువాలిటీలో చికిత్స చేయడానికి భారీ ఎమర్జెన్సీ రోగుల రోజువారీ అవసరాన్ని తీర్చడానికి ఇది సరిపోదు. రోగుల సంరక్షణ కోసం సాధ్యమయ్యే అన్ని మార్గాలు మరియు మార్గాలను అన్వేషించడం ద్వారా ప్రస్తుత ప్రమాదాన్ని 40 పడకల సామర్థ్యంతో విస్తరించడానికి ఏపీ ఎం ఎస్ ఐ డి సి, అధికారులు సవరించిన అంచనాలను ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు.అనంతపురంలోని జి జి హెచ్, ప్రాంగణంలో అంతర్గత రోడ్ల ఏర్పాటు చేయడానికి కావలసిన ప్రతిపాదనలు తయారు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీఎంఎస్ఐడిసి వారిని ఆదేశించారు. ఎన్ ఎం సి (నేషనల్ మెడికల్ కమిషన్) నిబంధనలకు అనుగుణంగా మరియు వైద్య విద్యార్థి ప్రదర్శన గది, రెసిడెంట్ డాక్టర్ల డ్యూటీ రూమ్ మరియు నర్సింగ్ స్టేషన్ గది/ఎగ్జామినేషన్ రూమ్ వంటి కొన్ని సౌకర్యాలను అందించడానికి, జి జి హెచ్ ప్రాంగణం నుండి సి .డి కి,డి సి హెచ్ ఎస్,కార్యాలయాన్ని మార్చాలని డి సి హెచ్ ఎస్ ను ఆదేశించారు. ఎస్ ఎస్ హెచ్, సిబ్బంది మరియు రోగుల అటెండెంట్ల అభ్యర్థన మేరకు, గుర్తించబడిన స్థలంలో ఎస్ ఎస్ హెచ్,లో ఒక క్యాంటీన్ ఏర్పాటు కు సంబంధించి ఎస్ ఎస్ హెచ్ పరిధిలో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. జూనియర్ వైద్యుల అభ్యర్థన మేరకు, ఒక స్టాఫ్ క్యాంటీన్, (సుమారు 24 గంటలు పని చేయడానికి) ఎస్ ఎస్ హెచ్ ఆవరణంలోని సరైన స్థలాన్ని లేదా గదిని గుర్తించి ప్రతిపాదనలు పంపాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు.అనంతపురంలోని జిజిహెచ్ , ఎస్ ఎస్ హెచ్, మరియు క్యాన్సర్ యూనిట్లోని ఆర్ .ఒ,వాటర్ ప్లాంట్ నిర్వహణలో సాయి సుధ ఎంటర్ప్రైజెస్, అనంతపురం యొక్క సంతృప్తికరమైన సేవల దృష్ట్యా, నిర్వహణ ఖర్చు రూ.1.00 కంటే తక్కువ ఉన్నందునతదుపరి సేవల కోసం అదే సంస్థను కొనసాగించడానికి అనుమతి ఇవ్వడం జరిగింది. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆసుపత్రిలో 65 లక్షలతో ఒక ల్యాబ్, 35 లక్షలతో ఒక మొబైల్ క్లినిక్, ప్రభుత్వ ఆసుపత్రిలో మదర్ బెస్ట్ ఫీడింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇంకా చాలా కంపెనీలను సంప్రదించామని వాటి ద్వారా నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.ఎంపీ ఫండ్స్ క్రింద హాస్పిటల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ముఖ్యంగా సెంట్రల్ ల్యాబ్ అభివృద్ధి, మెడికల్ కళాశాల డాక్టర్స్ ట్రైనింగ్ ట్రాన్స్పోర్ట్ కి బస్సును ఏర్పాటును, క్యాజువల్ విభాగం అభివృద్ధి చేయడానికి, మదర్ మిల్క్ విభాగం ఎక్స్టెన్షన్ కి, విశ్రాంత ధామం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏమి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాల గురించి ప్రధానంగా చర్చించారు. ఇంకా ఆసుపత్రిలో ఎలాంటి అభివృద్ధి చేయాలి అనే అంశాల గురించి చర్చించారు. అందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రభుత్వం వైపు నుంచి తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓపి సేవలపై కూడా పలువురు ప్రస్తావించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి రోజూ ఆస్పత్రికి చికిత్సల కోసం వందలాదిమంది వస్తుంటారని అయితే వారికి సరిపడా సౌకర్యాలు లేవన్నారు. వీటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరిగిన అభివృద్ధి సమావేశంలో అన్ని అంశాలు చర్చించామన్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను మెరుగుపరిచి, ప్రవేటుకు ధీటుగా వైద్య సేవలు అందించే విధంగా పనిచేస్తామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయనకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న, జిజిహెచ్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మాణిక్యాలరావు, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున రెడ్డి, డి సి హెచ్ ఎస్ పాల్ రవికుమార్, డిఎంహెచ్ఓ ఈ బి దేవి. కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, విశాల ఫెర్రర్, రవికాంత్ రమణ, ఇతర సభ్యులు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు, ప్రొఫెసర్లు, డాక్టర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## తాగునీటి పైప్ లైన్ నిర్మాణానికున్న అడ్డంకులు తొలగించి.. నిధులివ్వండి

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి

అనంతపురం కలెక్టరేట్ లో కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే సునీత

వెనక్కు వెళ్లిన జాకీ పరిశ్రమను మళ్లీ తీసుకురావాలని విజ్ఞప్తి

పీఏబీఆర్ నుంచి చెరువులకు నీరు వచ్చే నెల 15వరకు పొడిగించాలని విజ్ఞప్తి

సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

టూరిజంకు సంబంధించిన బ్రోచర్లను ఎమ్మెల్యే సునీతకు అందజేసిన కలెక్టర్



రాప్తాడు : రాప్తాడు నియోజకవర్గంలో తాగునీటి పైప్ లైన్ల నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుకున్న అడ్డంకులను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం ఆమె కలెక్టరేట్ లో ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులతో కలసి కలెక్టర్ ను కలిశారు. అంతకముందు రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లో ఉన్న తాగునీటి సమస్య, పైప్ లైన్ నిర్మాణాలు తదితర వాటి గురించి చర్చించారు. అధికారుల నుంచి అన్ని వివరాలు తీసుకున్న తర్వాత కలెక్టర్ ను కలిశారు. ఆత్మకూరు, రాప్తాడు, అనంతపురం రూరల్ మండలాలకు త్రాగునీటి పైప్ లైన్స్ ఏర్పాటు గురించి చర్చించారు. పంపనూరు ఫారెస్ట్ లో 2.1కిలోమీటర్ల క్లియరెన్స్, వేపచెర్ల – గొరిదిండ్ల ఫారెస్ట్ లో 1కిలోమీటర్ క్లియరెన్స్, కూడేరు మండలం చోళసముద్రం గ్రామంలో పైప్ లైన్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ పెండింగ్ పనులు పూర్తైతే పాపంపేట, కక్కలపల్లి కాలనీలకు నీరు త్వరగా వస్తుందన్నారు. జలజీవన్ పథకం కింద పీఏబిఆర్ నుంచి ఆత్మకూరు మండలంలోని 25గ్రామాలకు, అనంతపురం రూరల్ మండలంలోని 23గ్రామాలకు త్రాగునీరు ఇవ్వాలనే ప్రతిపాదనలో భాగంగా ఆత్మకూరు మండలానికి 35కోట్లు మంజూరు చేయగా.. 28కోట్ల పనులు జరిగినట్టు వివరించారు. అనంతపురం రూరల్ మండలానికి 26కోట్లు మంజూరు చేయగా 9కోట్ల పనులు జరిగాయన్నారు. రాప్తాడు మండలానికి 3కోట్లు మంజూరు చేయగా ఎలాంటి పనులు జరగలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్.డి.ఏ ప్రభుత్వం వాటర్ గ్రిడ్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని.. ఇందులో భాగంగా ఈ పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. అలాగే వేసవిలో తాగునీటి సమస్య రాకుండా గ్రామాల్లో ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని చోట్ల ట్యాంకర్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, మరికొన్ని చోట్ల బోర్ల నీటి లభ్యత గురించి ముందే తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాప్తాడు సమీపంలో జాకీ పరిశ్రమ కోసం స్థలం కేటాయించి.. పనులు చేపడితే.. అప్పట్లో రాజకీయ ఒత్తిళ్లతో పరిశ్రమ ఏర్పాటు కాలేదన్నారు. ఇప్పుడు మన ప్రభుత్వం తరుపున జాకీ పరిశ్రమతో మళ్లీ సంప్రదింపులు జరిపి.. తిరిగి పరిశ్రమ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. జాకీ పరిశ్రమ అంగీకరించకపోతే.. కొత్తగా గార్మెంట్స్ పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పించాలన్నారు. మరోవైపు పీఏబిఆర్ కుడికాలువ చెరువులకందించే నీరు ఇప్పటికే నిలిపివేశారని.. అయితే కనీసం 20శాతం కూడా చెరువులు నిండలేదన్నారు. ఈ చెరువులకు కనీసం 50 నుంచి 60శాతం వరకు అయినా నింపితే వేసవిలో సాగు, తాగునీటి సమస్య ఉండదన్నారు. వచ్చే నెల 15వరకు చెరువులకు నీరందించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హంద్రీనీవా కాలువకు లైనింగ్ పనులు కాకుండా వెడల్పు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. లైనింగ్ చేస్తే.. చాలా వరకు రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు. రైతుల తరుపున ఈ విజ్ఞప్తిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తన పరిధిలో ఉన్న వాటిని వెంటనే పరిష్కరిస్తామని.. కొన్ని ముఖ్యమంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ జిల్లాలో



టూరిజంకు సంబంధించిన (శాశ్వతమైనఅనంతపురం) పేరుతో హెరిటేజ్ టూరిజం సర్క్యూట్, ఎకో టూరిజం సర్క్యూట్, రిలీజియస్ సర్క్యూట్, అనంతపురం క్లస్టర్, కళ్యాణదుర్గం క్లస్టర్, తాడిపత్రి క్లస్టర్ బ్రోచర్లను ఎమ్మెల్యే పరిటాల సునీతకు అందజేశారు. జిల్లాలో ప్రాచీన దేవాలయాలు, కట్టడాలు వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటిని కలిసిన జిల్లా తెలుగునాడు యూనియన్ కమిటీ

తెలుగునాడు 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



అనంతపురం పెనుగొండ : ఏపీ తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 2025 వ సంవత్సరం యూనియన్ క్యాలెండర్ ను గౌరవనీయులు అనంతపురం శాసనసభ్యులు శ్రీ దగ్గుపాటి వెంకట ప్రసాద్ చేత ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అనంతపురం టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల నరసింహులు, ఏపీ తెలుగు నాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున ఎమ్మెల్యే దగ్గుపాటికి శాలువా కప్పి సన్మానించి పుష్ప గుచ్చం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మెడికల్ అండ్ హెల్త్ శాఖలో ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించడం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మురళీకృష్ణ, కోశాధికారి శివయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీలు సత్యనారాయణ, శివ ప్రసాద్, నాగశంకర్, కిరణ్ కుమార్, హరి కృష్ణ, లావణ్య, కుమారి బాయి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## మరో వందేళ్లయినా మనం గాంధీజీ సూచించిన మార్గంలోనే పయనిస్తాం

ఆయన దేశానికి అందించిన సేవలే కాదు..సూచించిన మార్గం చాలా గొప్పది

జాతిపిత మహాత్మా గాంధీజీ 77వ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి

జడ్పీ కార్యాలయంలో మహాత్మా గాంధీజీ విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి నివాళి



అనంతపురం, మరో వందళ్లైనా మనమంతా జాతిపిత మహాత్మా గాంధీజీ సూచించిన మార్గంలోనే పయనించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభిప్రాయపడ్డారు. జడ్పీ కార్యాలయం ఆవరణంలో జరిగిన మహాత్మా గాంధీజీ 77వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, హిందూపురం ఎంపీ పార్థసారథి, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలోపాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ మన దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అన్ని దేశాలు గాంధీజీ చూపిన మార్గంలోనే పయనిస్తున్నాయన్నారు. శాంతి అహింసతో ఏదైనా సాధించవచ్చని ఆయన నిరూపించారని ఆయన ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని

## సంపాదకీయం

# కాలచక్రంలో ఢిల్లీ రాజకీయాలు

కాలం ఎంత వేగంగా మారుతోంది! గత అయిదేళ్లతో పోలిస్తే ఇప్పుడు దేశ రాజకీయ, సామాజిక పరిస్థితుల్లో తీవ్ర మార్పులు వచ్చినట్లు కనపడుతోంది. 2014, 2019 సార్వత్రక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ లోక్‌సభలో అత్యధిక స్థానాలు సాధించింది. అయినప్పటికీ దేశంలో ప్రత్యామ్నాయ శక్తులు బలంగా ఉండేవి. విచిత్రమేమంటే 2024 సార్వత్రక ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 సీట్లు సాధించి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సి వచ్చినా, ప్రత్యామ్నాయ శక్తులు రోజురోజుకూ బలహీనపడుతున్నాయి. అయిదేళ్ల క్రితం 2020 జనవరిలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పౌరసత్వ చట్టంపై భారతీయ జనతా పార్టీని అత్యంత పదునైన భాషలో విమర్శించారు. భారత రాజ్యాంగ పీఠికలో ఏమి రాశారో చదివి మరీ వినిపించారు. ఆ రోజుల్లో కాంగ్రెస్ కూడా అంత బలంగా మాట్లాడేది కాదు. బీఆర్‌ఎస్ మాత్రమే కాదు, దేశంలో ప్రాంతీయ పార్టీలు ఎంతో కొంత బలంగా ఉన్నకాలమది. బీజేపీని ప్రాంతీయ పార్టీలే అడ్డుకుంటాయని, బీజేపీని ఎదుర్కోవడంలో కాంగ్రెస్ విఫలమవుతోందని విమర్శలు తలెత్తుతున్న రోజులవి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా, జార?ండ్, మహారాష్ట్ర, హర్యానా, పంజాబ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా కనిపించేవి. ఈ అయిదేళ్లలో పరిస్థితులు ఎంతో మారిపోయాయి. ఒడిషాలో 24 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజూ జనతాదళ్ అధినేత నవీన్ పట్నాయక్‌ను గద్దె దించి బీజేపీ పూర్తి మెజారిటీతో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని ఎవరైనా ఊహించారా? మహారాష్ట్రలో ఒకప్పుడు శివసేనతో పొత్తు కోసం అటల్ బిహారీ వాజపేయి, లాల్ కృష్ణ ఆడ్వాణీ ఎంతగానో ప్రయత్నించి బాల్‌థాకరేను తమ వైపునకు తిప్పుకున్నారు. అదే శివసేన మోదీకి ఎదురు తిరిగి కాంగ్రెస్, ఎన్‌సీపీతో కలిసి 2019లో ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అప్పుడు బీజేపీకి మహారాష్ట్రలోని 280 సీట్లలో కేవలం 105 సీట్లే దక్కాయి. అయినప్పటికీ శివసేన, ఎన్‌సీపీలను బీజేపీ చీల్చి ఆ ప్రభుత్వాన్ని పడగొట్టి, శివసేన చీలికవర్గం నేత ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు దోహదం చేసింది. గత ఏడాది ఎన్నికల్లో బీజేపీ స్వయంగా అత్యధిక సీట్లు సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, చీలిపోయిన ఎన్‌సీపీ, శివసేన పార్టీలు బీజేపీ పంచన చేరతాయని ఎవరు ఊహించారు? హరియాణాలో 2019లో ప్రాంతీయ పార్టీతో చేతులు కలిపి అధికారం ఏర్పాటు చేయాల్సి వచ్చిన బీజేపీ గత ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు కూడా అంచనా వేయలేకపోయారు. పంజాబ్‌లో 2019 వరకు అకాలీదళ్ లేకుండా బీజేపీ ఒకనాడు పోటీ చేసే పరిస్థితులు ఉండేవి కావు. వాజపేయి, ఆడ్వాణీ ప్రయత్నాల వల్లే అకాలీదళ్ బీజేపీకి స్నేహహస్తం చాచింది. కాని ఇప్పుడు అకాలీదళ్ అంతరించి పోయే పార్టీల జాబితాలో కలిసిపోయే ప్రమాదంలో పడింది. తెలంగాణలో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయి, లోక్ సభలో ఒక్క సీటు కూడా సాధించలేని దుస్థితిలో పడుతుందని, తన పార్టీని జాతీయ పార్టీగా మార్చాలని కలలు కన్న కేసీఆర్ ఫాం హౌజ్‌కు పరిమితమవుతారని, ఆయన పిల్లలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటారని ఆ పార్టీ నేతలు కలలో కూడా ఊహించి ఉండరు. ఒకప్పుడు 22 మంది ఎంపీలను, 151 ఎమ్మెల్యేలను గెలిపించుకున్న వైసీపీ ఆంధ్రప్రదేశ్‌లో స్వయంకృతాపరాధాల వల్ల చిత్తుగా ఓడిపోయి మనుగడ కోసం పోరావలసి వస్తుందని, జగన్ కుడిభుజంగా గుర్తింపు పొందిన విజయసాయిరెడ్డి కూడా రాజకీయ సన్యాసం చేస్తారని ఆ పార్టీ నేతల్లో ఎవరు ఊహించారు? ఈ నేపథ్యంలో ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తర్వాత బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్న నేత అరవింద్ కేజ్రీవాల్. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిన నేత కేజ్రీవాల్. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. నాడు ఢిల్లీలో గెలుపుకోసం అమిత్ షా నిద్రాహారాలు మాని రాత్రింబగళ్లు పనిచేశారు. జామియా, జేఎన్‌యూలలో బీభత్స వాతావరణం నెలకొంది. షాహిన్ బాగ్‌లో నెలల తరబడి నిరసన ప్రదర్శనలు జరిగాయి. పౌరసత్వ చట్టం, 370 అధికరణ రద్దు, త్రిపుల్ తలాఖ్, రామమందిర నిర్మాణంపై తీవ్ర ప్రచారం జరిగింది. అయినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని తిరస్కరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ వైపే మొగ్గు చూపారు. కాని 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృతమవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు ఆస్కారం లేదు. దేశంలో వివిధ ప్రాంతీయ పార్టీలను దెబ్బతీసేందుకు అనుసరించిన వైఖరినే బీజేపీ ఆమ్ ఆద్మీ పార్టీ పట్ల ప్రదర్శించినప్పటికీ, ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తనంతట తాను తన ప్రతిష్ఠ దిగజారిపోయే పనులు చేసిందనడంలో అతిశయోక్తి లేదు. టీఆర్‌ఎస్ మాదిరే ఆమ్ ఆద్మీ పార్టీ కూడా ప్రజా పోరాటం నుంచి పుట్టిన పార్టీ. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం

# గత ప్రభుత్వంలో ఏ జడ్పీటీసీకి ఎంత నిధులిచ్చారు

**వైసీపీ జడ్పీటీసీలకు ఎమ్మెల్యే దగ్గుపాటి స్ట్రాంగ్ కౌంటర్**

**పంచాయతీ రాజ్ వ్యవస్థను**

**ఈ ప్రభుత్వంలో గాడిలో పెడుతోంది**

**జడ్పీ సమావేశంలో వాట్సాప్**

**గవర్నెన్స్ ధన్యవాదా తీర్మానం**

**వ్యతిరేకించిన వైసిపి జడ్పీటీసీలు**

**ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యేలు దగ్గుపాటి,**

**ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథిలు**

**అభివృద్ధి పనులను అడ్డుకునే సంస్కృతి వైసీపీది..**

**మాది కాదు**

**రుద్రంపేట పంచాయతీలో జరిగిన**

**36లక్షల అవినీతికి ఎవరు బాధ్యులు**

**జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రశ్నలు**



అనంతపురం, పెనుగొండ : గత ప్రభుత్వంలో ఏ జడ్పీటీసీ ఎంత నిధులిచ్చారో చెప్పాలని.. జడ్పీ సర్వ సభ్య సమావేశంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైసీపీ జడ్పీటీసీలను నిలదీశారు. గురువారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నర్స్ పై మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ధన్యవాద తీర్మానం ప్రవేశ పెట్టగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆ తీర్మానాన్ని బలపరిచారు. దీనిని వైసీపీకి చెందిన జడ్పీటీసీలు అడ్డుకున్నారు. దీంతోఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేదంటూ వారు సభకు అంతరాయ కల్గించగా ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజులు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. మీరు జడ్పీటీసీలుగా మూడేళ్ల నుంచి ఉన్నారని అయితే ఎవరికి ఎంత నిధులు వచ్చాయి, ఏ గ్రామంలో ఏయే అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని నిలదీశారు. మీ ప్రభుత్వ హయాంలో నిధుల కోసం పోరాడకుండా ఇప్పుడు మంచి జరుగుతుంటే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అసలు జిల్లా పరిషత్ కు ఎంత మేర నిధులిచ్చారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీ రాజ్ విభాగానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. సర్పంచిలకు పూర్తిగా అధికారం ఇవ్వడమే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలు వేగంగా



జరుగుతున్నాయన్నారు. మరోవైపు మా మండలంలో టీడీపీ నాయకులు అభివృద్ధి పనులు అడ్డుకుంటున్నారంటూ ఓ జడ్పీటీసీ ఆరోపించగా, దీనికి కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి ఘాటుగానే రిప్లై ఇచ్చారు. అభివృద్ధిని అడ్డుకోవడం, పనుల ఆపడం వంటి సంస్కృతి వైసీపీదని అలాంటివి ప్రోత్సహించింది జగన్మోహన్ రెడ్డి అన్నారు. టీడీపీలో అలాంటివి ప్రోత్సహించరన్నారు. రుద్రంపేట పంచాయతీలో గత ప్రభుత్వంలో 36లక్షలు అవినీతి జరిగిందని విచారణ కమిటీ వేస్తే అది నిజమని తేలిందన్నారు. సర్పంచికు చెక్ పవర్ తొలగించారని అయితే అవినీతి జరిగిన 36లక్షలు ఎవరి నుంచి రికవరీ చేస్తారని ప్రశ్నించారు. దీనికి అధికారులు వివరణ ఇచ్చారు. వీటితో పాటు పలు అంశాల పై ఎమ్మెల్యే దగ్గుపాటి జడ్పీ సర్వసభ్య సమావేశంలో స్పందించారు.

# ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా సర్వజనాస్పత్రిలో ప్రభుత్వ సేవలు అందుతాయి

**గత ప్రభుత్వంలో ఆస్పత్రుల వైపు ఎవరూ తిరిగి చూడలేదు**

**ఆసుపత్రి అభివృద్ధి సొసైటి సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం..**

**ఎమ్మెల్యే దగ్గుపాటి**


**సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రిని**

**అభివృద్ధి చేస్తున్నాం.. ఎంపీ అంబికా**



అనంతపురం, పెనుగొండ : ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా అనంతపురం సర్వజనాస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలలో వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి సొసైటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటితోపాటు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఆస్పత్రి అభివృద్ధి నూతన కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, విశాల ఫెర్రర్, రవికాంత్ రమణ, ఇతర సభ్యులు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏమి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాల గురించి ప్రధానంగా చర్చించారు. ఇంకా ఆసుపత్రిలో ఎలాంటి అభివృద్ధి చేయాలి అనే అంశాల గురించి చర్చించారు. అందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం, ప్రభుత్వం వైపు నుంచి తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఓపి సేవలపై కూడా పలువురు ప్రస్తావించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి రోజూ ఆస్పత్రికి చికిత్సల కోసం వందలాదిమంది వస్తుంటారని అయితే వారికి సరిపడా సౌకర్యాలు లేవన్నారు. వీటిని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జరిగిన అభివృద్ధి సమావేశంలో అన్ని అంశాలు చర్చించామన్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న క్యాంటీన్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలను మెరుగుపరిచి, ప్రవేటుకు ధీటుగా వైద్య సేవలు అందించే విధంగా పనిచేస్తామన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయనకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆసుపత్రిలో 65 లక్షలతో ఒక ల్యాబ్, 35 లక్షలతో ఒక మొబైల్ క్లినిక్, ప్రభుత్వ ఆసుపత్రిలో మదర్ బెస్ట్ ఫీడింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇంకా చాలా కంపెనీలను సంప్రదించామని వాటి ద్వారా నిధులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.

# దావోస్‌లో ఏపీ బ్రాండ్ ధగ ధగ!




రాష్ట్రం అపారమైన అవకాశాలకు గని అని, సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులతో పాటు దేశంలో ఎక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని దావోస్ సదస్సులో చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను ఆయన తెలియజేసారు. ప్రపంచ దేశాలకు చెందిన వ్యాపార దిగ్గజాలు, వివిధ దేశాల అధినేతలు పాల్గొనే దావోస్ ఆర్థిక సదస్సు పెట్టుబడులు ఆకర్షించేందుకు అద్భుతమైన అవకాశమున్న చోటు. ఇది ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసే అద్భుతమైన వేదిక కూడా. మేధావులు, సామాజిక కార్యకర్తలు, ఆర్థిక నిపుణులు, పాత్రికేయులు పాల్గొనే అతి కీలకమైన సమావేశం అది. నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం రాష్ట్రంలో పెట్టుబడులు సాధనే లక్ష్యంగా దావోస్‌లో వివిధ వ్యాపార దిగ్గజాలతో వరుస భేటీలయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్రానికి వీలైనన్ని పరిశ్రమలు తీసుకురావడమే లక్ష్యంగా, ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేసి రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించి పారిశ్రామికీకరణను కొత్త పుంతలు తొక్కించేందుకు, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక, వ్యాపార దిగ్గజాలను ఒప్పించి రాష్ట్రానికి రప్పించడానికి భగీరథ ప్రయత్నం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ మంత్రి లోకేష్. రాష్ట్రం పెట్టుబడులకు అత్యంత అనుకూల ప్రదేశమని ప్రపంచ దేశాలకు చాటి చెప్పేందుకు ప్రతిష్మాత్మకమైన ప్రపంచ ఆర్థిక ఫోరాన్ని చంద్రబాబు వేదికగా చేసుకున్నారు. ఏపీ అపారమైన అవకాశాల గని అని, వ్యవసాయ ఉత్పత్తులు, 1,053 కిలోమీటర్ల సుదూర తీరప్రాంతం, విశాలమైన రోడ్లు, విమాన సదుపాయాలు, పోర్టులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయని, దేశంలో మరెక్కడా లేని విధంగా పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలకు 15 రోజుల్లో అన్ని అనుమతులు మంజూరు చేసేందుకు ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ప్రత్యేక వ్యవస్థను సిద్ధం చేస్తామని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ఇటీవల తీసుకొచ్చిన పది పాలసీలను దావోస్ వేదికగా ఆయన తెలియజేసారు. 74 ఏళ్ల వయస్సులో దావోస్‌లో గడ్డ కట్టే చలిలోనూ పర్యటించి దేశాధినేతలతోను, బిల్‌గేట్స్ నుంచి టాటా గ్రూపు చంద్రశేఖరన్, తదితర వ్యాపార దిగ్గజాలతో సమావేశమవుతూ ఐటీ నుంచి ఏఐ వరకు, విస్తృతంగా పెట్టుబడుల వేట సాగించారు చంద్రబాబు. మాజీ సీఎం జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో దావోస్ సదస్సులో ఆంధ్రప్రదేశ్ అడ్రస్ గల్లంతు అయి రాష్ట్రం నుంచి దావోస్‌లో ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం మాట దేవుడెరుగు. ఉన్న కంపెనీలను వెళ్లగొట్టడమే పనిగా జగన్ ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ విధానాలు, కొత్త పెట్టుబడులకు ఉన్న అవకాశాలను దూరం చేశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి దావోస్ సదస్సులో మళ్లీ ఏపీ బ్రాండ్ ధగ ధగ లాడింది. రాష్ట్రానికి పెట్టుబడులను, కంపెనీలను ఆకర్షించే లక్ష్యంతో దావోస్ పెవిలియన్లలో వరస సమావేశాలతో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ విరామం లేకుండా గడిపారు. గ్రీన్, క్లీన్ ఎనర్జీకి ఏపీ గమ్యస్థానంగా మారిన తీరును దిగ్గజ కంపెనీలకు చెప్పి, సానుకూల స్పందనను రాబట్టారు. హైడ్రోజన్ హబ్, డేటా సెంటర్లు, గూగుల్ క్లౌడ్ విస్తరణ, వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిశ్రమ హోదా, ఇలా రాష్ట్రాభివృద్ధిని కొత్త పుంతలు తొక్కిస్తున్న విధానాన్ని దావోస్ వేదికపై ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేశారు. స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ ఫిష్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ యాజమాన్యాలతో చంద్రబాబు బృందం వరుస సమావేశాలు నిర్వహించింది. రాష్ట్రంలో రీసెర్చి సెంటర్ ఏర్పాటుకు స్విస్‌మెన్ సంస్థ ముందుకొచ్చింది. ఇన్నోవేషన్ హబ్‌లు, ఇంక్యుబేటర్లను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. అడ్వాన్స్‌డ్ కోటింగ్ సొల్యూషన్ సెంటర్ ఏర్పాటుకు ఓర్లికాన్ మొగ్గుచూపింది. ఏఐ సెంటర్ల ఏర్పాటుపైనా ఆసక్తిని చూపింది. అడ్వాన్స్‌డ్ సీలింగ్ సొల్యూషన్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేయాలని ఆంగ్స్ ఫిష్టర్ సంస్థను చంద్రబాబు కోరగా, ఆ సంస్థ సానుకూలత వ్యక్తం చేసింది. రీసెర్చి టెక్స్‌టైల్ యూనిట్ ఏర్పాటుకు స్విస్ టెక్స్‌టైల్స్ కంపెనీ ముందుకొచ్చింది. ప్రపంచంలోనే అదిపెద్ద సముద్రయాన రంగ సంస్థ మార్స్క్... ఏపీలోని సముద్రతీరం పట్ల ఆసక్తి చూపి త్వరలోనే పర్యటనకు వస్తామని హామీ ఇచ్చింది. విశాఖ, తిరుపతిలో కార్యకలాపాలను ప్రారంభించాలన్న చంద్రబాబు ఆహ్వానానికి సిస్కో సానుకూలంగా స్పందించింది. తిరుపతి, విశాఖలో సెమికండక్టర్ యూనిట్లను స్థాపించే విషయమై త్వరలో నిర్ణయం తెలుపుతామని దక్షిణ కొరియాకు చెందిన ఎల్జీ కెమ్ సంస్థ సీఈవో పిన్‌హక్ చియోబ్ తెలిపారు. కార్ల్స్‌బెర్గ్ గ్రూప్ రాష్ట్రంలో పండ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు, ప్యాకేజ్‌డ్ డ్రింకింగ్ వాటర్ ఉత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు సానుకూలత ప్రదర్శించింది. విశాఖ, అమరావతిలో గూగుల్ డిజైన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చంద్రబాబు కోరగా, గూగుల్ క్లౌడ్ సీఈవో కురియన్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రాన్ని పెట్రోలియం హబ్‌గా మార్చే దిశలో భాగస్వాములమవుతామని పెట్రోనాస్ సంస్థ తెలిపింది. రాష్ట్రంలో పెప్సికో ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు చైర్మన్ స్టీవెన్ కెహెూ సంసిద్ధత వ్యక్తం చేశారు. ఆరోగ్య, విద్యారంగాల్లో కొత్త ఆవిష్కరణలకు ఏపీని కేంద్రంగా మార్చే అంశాన్ని మిలిండా గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌ను కలిసి చంద్రబాబు చర్చించారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నోస్టిక్స్‌ను నెలకొల్పేందుకూ, ఏఐ వర్సిటీ ఏర్పాటు చేసేందుకు బిల్‌గేట్స్ సమ్మతి తెలిపారు. యువతకు బంగారు బాటలు వెయ్యాలని దావోస్‌లో పెట్టుబడుల కోసం వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస భేటీలయ్యారు ఐటీ మంత్రి లోకేష్. యువతకు ఉపాధి అవకాశాల్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో నాలుగు రోజులు విరామం లేకుండా దావోస్‌లో పర్యటించి పలువురు పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు, సీఈఓలతో వరుసగా సమావేశమయ్యారు. కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్‌తో మంత్రి లోకేష్ సమావేశం అయి ఏపీని ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగంలో డీప్ టెక్ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం అనే విషయాన్ని స్పష్టం చేశారు. విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో 22 లక్షల చదరపు అడుగుల కోవర్కింగ్ స్థలం అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ వృద్ధి వ్యూహాలు, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం లాంటి ద్వితీయశ్రేణి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించమని లోకేష్ కోరగా, త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు రవికుమార్. సంస్థలో పనిచేస్తున్న 80వేల మంది ఉద్యోగులను టైర్%-%1, టైర్%-%2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించాం. గ్లోబల్ స్కిల్ ఇనీషియేటివ్‌లో భాగంగా జెనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అట్లాగే విద్యారంగంలో ప్రపంచస్థాయి శిక్షణకు సహకరించాలని వరల్డ్ ఎకనమిక్ ఫోరం న్యూఎకానమీ, సొసైటీ విభాగం ఎంగేజ్‌మెంట్, ఆపరేషన్స్ విభాగాధిపతి రవి గుత్తాను మంత్రి లోకేశ్ కోరారు. ఏపీలో విద్యారంగంలో గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించేందుకు సహకరించాలని, పరిశ్రమల పరంగా అధునాతన శిక్షణ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయమని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్‌ను ఛాంపియన్‌గా నిలపాలని లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు కాలంతో పోటీ పడుతున్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com